

స్ట్రాంగ్‌రూమ్‌కు నలువైపులా 144 సెక్షన్: ఎస్పీ

అనకాపల్లి రూరల్, మే 15: జిల్లాలో ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌కు నలువైపులా కిలోమీటరు పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్పీ కేవీ మురళీకృష్ణ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈవీఎంలను భద్రపరిచారన్నారు. ఇప్పటికే మూడెంచల భద్రత ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో స్ట్రాంగ్‌రూములు ఉంటాయని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్థంగా విధులు నిర్వహించాలని సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు.

వలంటీర్ల తీరుపై ఈసీ ఆరా!



వైసీపీ సేవలో తరించినవారి వివరాల సేకరణ

- రాజీనామా ముసుగులో ప్రచారంలో పాల్గొన్న వలంటీర్లు
- ఓటర్లను తరలించడంలోనూ కీలక బాధ్యతలు వారివే
- పోలింగ్ ఏజెంట్లుగా సేవలందించిన మరికొంత మంది



గొలుగొండలో పోలింగ్ బూత్ వద్ద వైసీపీ శిబిరంలో ఓటరు స్లిప్పులు అందిస్తున్న వలంటీర్లు (ఫైల్ ఫొటో)

(అనకాపల్లి, ఆంధ్రజ్యోతి)

ఎన్నికల సంఘం ఎన్ని నిబంధనలు అమలుచేసినా, హెచ్చరికలు జారీ చేసినా పట్టించుకోని వలంటీర్లు ఎన్నికల్లో బహిరంగంగానే అధికార వైసీపీ సేవలో తరించారు. కొంతమంది రాజీనామా చేశాం కాబట్టి మా ఇష్టం అనే రీతిలో వ్యవహరించగా, మరికొంతమంది వలంటీర్లుగా కొనసాగుతూనే వైసీపీ అభ్యర్థుల విజయం కోసం చెమటోడ్చారు. జిల్లాలో వలంటీర్ల వ్యవహారంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ప్రత్యేకంగ ఆరా తీస్తున్నట్టు సమాచారం.

జిల్లాలో అధికార వైసీపీ అభ్యర్థుల సేవలో కొందరు వలంటీర్ల బరితెగింపు వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. రాజీనామా ముసుగేసుకొని వైసీపీ జెండాలు పట్టుకొని కార్యకర్తల్లా మారిపోయారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో కొందరు వలంటీర్లు వైసీపీ తరఫున బహిరంగంగానే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పోలింగ్ రోజున వైసీపీకి అనుకూలంగా ఓట్లు వేయించేందుకు వీలుగా ఓటర్లను కేంద్రాలకు తరలించే బాధ్యతలను కూడా వారే భుజాన ఎత్తుకున్నారు. ఎన్నికల సమయంలో వలంటీర్ల విధులపై ఆంక్షలు విధించాలని కోరుతూ సిటిజన్ ఫర్ డెమోక్రసీ గత ఫిబ్రవరిలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు మార్చి 13న ఈసీకి కీలక ఆదేశాలు జరీ చేసింది. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ ముగిసేవరకు వలంటీర్లు విధులకు దూరంగా ఉండాలని, పింఛన్లు పంపిణీ కూడా చేయవద్దని, సంక్షేమ పథకాల అమలులో జోక్యం చేసుకోవద్దని ఎన్నికల సంఘం సూచించింది. వలంటీర్లు ఉపయోగించే మొబైల్ నంబర్లు, ట్యాబ్‌లు, బయోమెట్రిక్ యంత్రాలను ఎన్నికల అధికారుల వద్ద డిపాజిట్ చేయాలని, పోలింగ్ ఏజెంట్లుగా ఉండకూడదని కూడా స్పష్టం చేసింది. కానీ జిల్లాలో కొందరు వలంటీర్లు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను బేఖాతరు చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి.

వైసీపీ ప్రచార కార్యకర్తల్లా

జిల్లాలో వలంటీర్లు నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ పక్షాన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కొందరు రాజీనామా చేసినట్టు ప్రకటించి, పోలింగ్ రోజున వైసీపీకి పోలింగ్ ఏజెంట్లుగా కూర్చున్నారు. జిల్లాలో అధికారుల లెక్కల ప్రకారం 24 మండలాల పరిధిలోని 522 సచివాలయాల్లో 8,139 మంది వలంటీర్లు పనిచేస్తున్నారు. ఎన్నికల సంఘం వీరిపై ఆంక్షలు విధించడంతో 4,918 మంది రాజీనామా చేశారు. మరో 3,221 మంది కొనసాగుతున్నారు. అయితే కొంతమంది వలంటీర్లు రాజీనామా చేయకుండానే వైసీపీకి అనుకూలంగా పనిచేశారని విపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు.

ఓటర్లను తరలింపులోనూ...

పోలింగ్ రోజున కేంద్రాలకు ఓటర్లను తరలించడంలోనూ వలంటీర్లే కీలకంగా వ్యవహరించారని సమాచారం. నర్సీపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో రాజీనామా చేసిన కొందరు వలంటీర్లు వైసీపీ పోలింగ్ ఏజెంట్లుగా నియమితులవడం వివాదాస్పదంగా మారింది. దీనిపై టీడీపీ నాయకులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. మాకవరపాలెం, చోడవరం నియోజకవర్గం రోలుగుంట, బుచ్చెయ్యపేట, రావికమతం మండలాల్లో కొందరు వలంటీర్లు గ్రామీణ ప్రాంత ఓటర్లను ఆటోల్లో దగ్గరుండి మరీ పోలింగ్ కేంద్రాలకు తరలించారు. అనకాపల్లి నియోజకవర్గం కశింకోట మండలంలో వలంటీర్లు బహిరంగంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాగా వలంటీర్లు బహిరంగంగా వైసీపీకి వత్తాసు పలకడాన్ని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణిస్తోంది. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వలంటీర్లు, పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లుగా వెళ్లిన వారి వివరాల సేకరిస్తున్నట్టు సమాచారం. ఎంపీడీవోలు అందించిన నివేదిక మేరకు ఎన్నికల్లో నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వలంటీర్లపై చర్యలు, పోలీసు కేసులు తప్పవనే ప్రచారం జరుగుతోంది.

గ్రామీణంలో వెల్లివిరిసిన ఓటరు చైతన్యం

66 పోలింగ్ కేంద్రాలలో 90 శాతానికి పైగా పోలింగ్

- 186 కేంద్రాలలో 80 శాతానికి పైగా నమోదు
- నర్సీపట్నంలోని నాలుగు కేంద్రాలలో 60 శాతంలోపు పోలింగ్
- ఆరు కేంద్రాలలో 70 శాతం కంటే తక్కువ పోలింగ్



మాకవరపాలెం మండలం శెట్టిపాలెంలో బారులు తీరిన ఓటర్లు (ఫైల్ ఫొటో)

నర్సీపట్నం, మే 15:

గ్రామీణ ఓటర్లలో చైతన్యం వెల్లివిరిసింది. నర్సీపట్నం నియోజకవర్గంలోని నర్సీపట్నం, నాతవరం, మాకవరపాలెం, గొలుగొండ మండలాల పరిధిలోని 262 పోలింగ్ కేంద్రాలలో 66 చోట్ల 90 శాతానికి పైగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అత్యధికంగా గొలుగొండ మండలం దిబ్బలపాలెంలో 97.67 శాతం పోలింగ్ నమోదయింది. అదే విధంగా 186 పోలింగ్ కేంద్రాలలో 80 శాతానికి పైగా ఓట్లు వేశారు.

సార్వత్రిక ఎన్నికలలో పట్టణ ప్రాంతం కంటే గ్రామీణ ప్రాంతాల వారి ఓట్లు అభ్యర్థుల విజయంలో కీలకం కానున్నాయి. ఉదయాన్నే పోలింగ్ కేంద్రాలకు రావడం, అర్ధరాత్రి దాటినా ఓటు వేసిన తరువాతే ఇంటి ముఖం పట్టే నైజం గ్రామాల్లోని ప్రజలది. దీనికి ఉదాహరణ గొలుగొండ మండలం కసిమి గ్రామంలో రాత్రి 8 గంటల వరకు క్యూలో ఉండి గ్రామస్థులు ఓట్లు వేశారు. నర్సీపట్నం మండలం అమలాపురంలో రాత్రి 9.30 గంటల వరకు పోలింగ్ జరిగింది. మాకవరపాలెం మండలంలోని శెట్టిపాలెం, కోడూరు, పాపయ్యపాలెం, పెద్దిపాలెం, గిడుతూరు పోలింగ్ కేంద్రాలలో రాత్రి వరకు క్యూలో ఉండి ఓట్లు వేశారు. నాతవరం మండలంలోని జిల్లెడపూడి, గుమ్మిడిగొండ, మన్యపు ఉరట్ల గ్రామాలలో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.

నర్సీపట్నం మండలంలో తక్కువ

సార్వత్రిక ఎన్నికలలో 70, 60 శాతం కంటే దిగువన పోలింగ్ జరిగిన కేంద్రాలు నర్సీపట్నం మండలంలోని పట్టణ ప్రాంతంలోనే ఉండడం గమనార్హం. నర్సీపట్నంమునిసిపాలిటీ పరిధిలోని శారదానగర్ 141, 142, 143, 144 పోలింగ్ కేంద్రాలలో 60 శాతం కంటే తక్కువ శాతం పోలింగ్ జరిగింది. ఇక్కడ 143 పోలింగ్ కేంద్రంలో నియోజకవర్గంలో అత్యల్పంగా 49.94 శాతం పోలింగ్ జరగడం గమనార్హం. నర్సీపట్నంలోని 160, 179, 180, పెదబొడ్డేపల్లిలోని 193,195 పోలింగ్ కేంద్రాలలో 70 శాతం కంటే తక్కువ పోలింగ్ నమోదయింది.

90 శాతానికి పైగా పోలింగ్ జరిగిన కేంద్రాలివే...

గొలుగొండ మండంలో చీడికాడ నాగాపురంలోని 3,4 పోలింగ్ కేంద్రాలు, పుత్తడి గైరంపేటలోని 28, ముంగర్లపాలెంలోని 29, దిబ్బలపాలెంలోని 30, పాకలపాడులో 31, కొమిరలోని 37, చీడిగుమ్మల 38, 39, 40, 41, గుండుపాల కొత్తూరులోని 43, చోద్యంలోని 48, 49, నల్లగడ్డంపాలెంలోని 50, కొత్త ఎల్లవరంలోని 52, 54 పోలింగ్ కేంద్రాలలో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదయింది. నాతవరం మండలంలోని పెదజగ్గంపేటలోని 68, పి. కొత్తగూడెంలోని 69, 70, గుణిపూడిలోని 71, 72, 73, 74, శరభూపాలపట్నంలోని 75, వెదురుపల్లిలోని 79, 80, గుమ్మడిగొండ 81, 82, ఈబీ అగ్రహారంలోని 105, గన్నవరంలోని 106, 107 ... మిగతా 8వ పేజీలో

ముద్దుర్తిలో ఇసుక దందా

నదిలోనే యథేచ్ఛగా తవ్వకాలు

- ఎన్నికల హడావిడిలో యంత్రాంగం
- ఇదే అదనుగా జోరందుకున్న అక్రమాలు



ముద్దుర్తిలో సంగమేశ్వరాలయం వద్ద జోరుగా సాగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలు

చోడవరం, మే 15:

అధికార యంత్రాంగం ఎన్నికల హడావిడిలో నిమగ్నమై ఉన్న తరుణంలో అక్రమార్కులు ఇసుక దందా కొనసాగించారు. మండలంలోని ముద్దుర్తి సంగమేశ్వరాలయం వద్ద నదిలో నీటిలోనే ఇసుకను అక్రమంగా తవ్వితీసి, పెనాలపై ఒడ్డుకు చేర్చి, వాహనాల్లో తరలించేస్తున్నారు.



నదిలో పెనాలలో ఇసుక తవ్వకాలు సాగిస్తున్న దృశ్యం

ముద్దుర్తి నుంచి ప్రతిరోజూ లారీలలో భారీగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. అనకాపల్లి తదితర ప్రాంతాలకు దర్జాగా తరలిపోతున్నది. ముద్దుర్తి వద్ద శారదా, పెద్దేరు, బొడ్డేరు నదులు కలిసే సంగమేశ్వరాలయం వద్ద సాగుతున్న దందాలో భాగంగా బెల్లం తయారుచేసే పెనాలతో నదిలోకి వెళ్లి నీటిలోనే ఇసుకను తవ్వి, తీరానికి తెస్తున్నారు. అక్కడ పోగులువేసి, వాహనాల్లో జోరుగా అక్రమంగా తరలిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాక ముందు అధికారుల దాడులతో కొద్దిరోజులు ఆగిన ఈ ఇసుక దందా, ఆ తరువాత దర్జాగా సాగిపోతోంది.

రేయింబవళ్లూ తరలింపు

గతంలో రాత్రివేళల్లో మాత్రమే సాగే ఇసుక అక్రమ తవ్వకాలు తాజాగా పట్టపగలు కొనసాగుతుండడం విశేషం. అనకాపల్లి ప్రాంతానికి దగ్గరగా ఉండడం, ఇసుక అక్రమ రవాణాదారులకు అనుకూలంగా ఉండడంతో ముద్దుర్తిలో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది. పెనాలతో నది నుంచి ఇసుక తవ్వి, ఒడ్డుకు చేర్చి, ట్రైరుబళ్లతో రహస్య ప్రదేశాల్లో నిల్వ చేస్తున్నారు. అక్కడి నుంచి రాత్రి సమయాల్లో లారీలలో వివిధ ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

భక్తుల ప్రాణాలకు ముప్పు

సంగమేశ్వరాలయయంలో ఇసుక అక్రమ తవ్వకాల కారణంగా ఆలయం వద్ద నది ప్రమాదకరంగా మారుతోంది. దీంతో స్నానాలకు దిగే భక్తులు గోతుల్లో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఏటా కార్తీకమాసంలో వందలాది మంది భక్తులు నదిలో ... మిగతా 8వ పేజీలో



అర్ధరాత్రి ఈవీఎంలను తరలిస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల అగచాట్లు!

- పోలింగ్ సామగ్రి చేరవేయడానికి పాట్లు

అనకాపల్లి, మే 15 (ఆంధ్రజ్యోతి):

ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు ఇబ్బందులు తప్పలేదు. జిల్లాలో సోమవారం రాత్రి పోలింగ్ ముగిశాక ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోలింగ్ సామగ్రిని జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్‌రూమ్‌కు చేరవేసేందుకు ఉద్యోగులు అష్టకష్టాలు పడ్డారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామగ్రిని జిల్లా కేంద్రంలోని రిసెప్షన్ సెంటర్‌కు చేర్చడం కోసం సుమారు 12 గంటల సమయాన్ని అదనంగా కేటాయించాల్సి వచ్చిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సామగ్రితో సహా సోమవారం అర్ధరాత్రి జిల్లా కేంద్రానికి చేరుకున్నా, స్ట్రాంగ్‌రూమ్‌లో అప్పగించేందుకు గంటల సమయం నిరీక్షించాల్సి వచ్చిందంటున్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ఆదివారం సాయంత్రం విధుల్లో చేరిన తరువాత పోలింగ్ ముగిశాక మంగళవారం సాయంత్రం వరకు విధుల్లోనే ఉండిపోవాల్సి రావడంతో కనీసం కాలకృత్యాలు తీర్చుకోడానికి కూడా అవకాశం లేకుండా ఇబ్బందులు పడాల్సి వచ్చిందని వాపోతున్నారు. జిల్లాలో పాయకరావుపేట, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల పరిధిలోని మారుమూల గ్రామాలనుంచి ఈవీఎంలు కలెక్టరేట్‌కు, ఎస్పీ కార్యాలయానికి ఆనుకొనివున్న స్ట్రాంగ్‌రూమ్‌కు చేరవేయడం పరీక్షగా మారింది. జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో వున్న శంకరంలో స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాటు చేయడంతో ప్రధాన రహదారి నుంచి ఇరుగ్గా వున్న శంకరం రోడ్డులో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ఫలితంగా స్ట్రాంగ్‌రూమ్‌కు వద్దకు చేరేందుకు అవకాశం లేక వాహనాలను గంటల తరబడి నిలిపివేశారు. దీంతో ఉద్యోగులు వాహనాల్లోనే గడపాల్సి వచ్చింది. గొలుగొండ, నాతవరం, మాడుగుల, కోటవురట్ల, రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల నుంచి పోలింగ్ సిబ్బంది మంగళవారం సాయంత్రం వరకు స్ట్రాంగ్‌రూమ్‌లో సామగ్రికి అప్పగించేందుకు వేచివుండాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం ఓట్ల లెక్కింపు రోజైనా ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పెల్లుబుకిన ప్రభుత్వ వ్యతిరేకత?



వైసీపీపై పలు వర్గాల్లో స్పష్టంగా కనిపించిన అసంతృప్తి

- కూటమి అభ్యర్థులకు ఓట్ల వర్షం
- జగన్ పాలనపై యువత, నిరుద్యోగులు, విద్యావంతుల్లో అసహనం
- నిత్యావసర ధరలు, విద్యుత్/ఆర్టీసీ చార్జీల పెంపు ప్రధాన కారణం
- మహిళలను ఆకర్షించిన కూటమి మేనిఫెస్టో
- ఉమ్మడి విశాఖ జిల్లాలోని అనేక నియోజక వర్గాల్లో ఇదే ట్రెండ్
- స్థానిక పరిస్థితుల మేరకు మూడు, నాలుగు నియోజక వర్గాల్లోనే వైసీపీ అభ్యర్థులకు కాస్త సానుకూలత
- మిగిలిన చోట్ల కూటమి వైపు మొగ్గు చూపిన ఓటర్లు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

"వైసీపీ ఐదేళ్ల పాలనలో విశాఖ నగర అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదు. పైగా ప్రతిపక్షాలకు చెందిన ఆస్తులపై దాడులు. ఇవన్నీ కక్షపూరిత రాజకీయాలకు దారితీసేలా కనిపించాయి. జగన్‌కు పాలనా అనుభవం లేదని స్పష్టంగా తేలింది. వ్యక్తిగత లబ్ధి, ద్వేషం కంటే... రాష్ట్రాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చే నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని అర్థమైంది. అందుకే నాతోపాటు నా సర్కిల్‌లోని ఎంతో మంది ఉదయాన్నే వెళ్లి కూటమి అభ్యర్థులకు ఓటేసి వచ్చాం" - నగరానికి చెందిన ఓ ప్రముఖ వైద్యుడు

"ఐదేళ్లలో నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం తీరని ద్రోహం చేసింది. ఉపాధ్యాయ పోస్టుల భర్తీ విషయంలో నిరాశపరి చింది. ఈ ప్రభుత్వానికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని కుటుం బ సభ్యులతోపాటు బంధువులతోనూ కూటమి అభ్యర్థులకు ఓటు వేయించాను"

\- ఒక నిరుద్యోగి

సార్వత్రిక ఎన్నికల్లో మెజారిటీ వర్గాలు కూటమి వైపు మొగ్గు చూపినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికార పార్టీపై అనేక వర్గాల్లో తీవ్రమైన వ్యతిరేకత కనిపించింది. ముఖ్యంగా యువత, ఉద్యోగులు, విద్యావంతులు, వ్యాపారులు, మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి, ఉన్నత వర్గాలకు చెందిన ప్రజలు వైసీపీకి వ్యతి రేకంగా ఓటేసినట్టు చెబుతున్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రభు త్వం తీసుకున్న నిర్ణయాలు, పాలనా వైఫల్యాలతో విసిగి పోయిన ఎంతోమంది మార్పు కావాలని పోలింగ్ కేంద్రాల వద్ద బహిరంగంగా మాట్లాడుకోవడం వినిపించింది. ముఖ్యంగా యువ ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులుతీరారు. వీరిలో చాలామంది ప్రభుత్వ ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతున్నవారు, ఉన్నత చదువులు కోర్సులు పూర్తిచేసి ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు రాక ఇళ్లల్లోనే ఉంటున్నవారు ఉన్నారు. వీరంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసినట్టు చెబు తున్నారు. ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా లక్షలాది మంది నిరుద్యోగులకు సీఎం జగన్ అన్యాయం చేశారని, అందుకే బెంగళూరు నుంచి వచ్చి మరీ కూటమి అభ్యర్థులకు ఓటేశానని ప్రసన్నకుమార్ అనే యువకుడు వెల్లడించాడు. ... మిగతా 8వ పేజీలో

నేటి నుంచి ఏపీ ఈఏపీసెట్

23వ తేదీ వరకూ నిర్వహణ



విశాఖపట్నం, మే 15 (ఆంధ్రజ్యోతి):

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీఈఏపీసెట్-2024) గురువారం నుంచి ప్రారంభం కానున్నది. ఈ నెల 16, 17 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన పరీక్ష జరగనున్నది. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి పరీక్ష 18, 19, 20, 21, 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్టు ఉన్నత విద్యా శాఖ తెలిపింది. ఇందుకోసం ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో నాలుగు (అనకాపల్లి, గాజువాక, ఆనందపురం, విశాఖపట్నం సిటీ) రీజనల్ సెంటర్లు ఏర్పాటుచేశారు. వీటి పరిధిలో ఎంపిక చేసిన కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. అనకాపల్లి రీజనల్ సెంటర్ పరిధిలో ఇంజనీరింగ్ కోర్సుకు 845 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కోర్సుకు 368 మంది, రెండు కోర్సులకు 12 మంది కలిపి మొత్తం 1,225 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆనందపురం రీజనల్ సెంటర్ పరిధిలో ఇంజనీరింగ్ కోర్సుకు 1,793 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కోర్సులకు 772 మంది, రెండు కోర్సులకు కలిపి ఏడుగురు మొత్తం 2,572 మంది, గాజువాక రీజనల్ సెంటర్ పరిధిలో ఇంజనీరింగ్‌కు 10,131 మంది, ఫార్మసీ అండ్ అగ్రికల్చర్ కోర్సుకు 3,479 మంది, రెండు కోర్సులకు కలిపి 37 మంది కలిపి మొత్తం 13,647 మంది దరఖాస్తు చేశారు. అలాగే, విశాఖపట్నం రీజనల్ సెంటర్ పరిధిలో ఇంజనీరింగ్‌కు 20,502 మంది, ఫార్మసీ అండ్ అగ్రికల్చర్ కోర్సుకు 5,793 మంది, రెండింటికీ కలిపి 70 మంది..మొత్తం 26,365 మంది దరఖాస్తు చేసుకున్నారు.

క్రైం... crime news

ఉరిపోసుకుని యువకుడి ఆత్మహత్య


గోవింద (ఫైల్ ఫొటో)

కశింకోట, మే 15 : ఉరిపోసుకుని ఓవ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి హెడ్ కానిస్టేబుల్ అప్పలకొండ కథనం ప్రకారం వివరాలివి. మండలంలోని తాళ్లపాలెం పంచాయతీ బంగారయ్యపేట బీసీ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి మదిని గోవింద (28) ఉంటున్నాడు. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు ఓటు వేసేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఆ తరువాత నుంచి కనిపించకపోవడంతో ఇతని తల్లి రాము బుధవారం వీరి ఇంటికి సమీపంలో గల తమ సొంత పెంకుటింట్లోకి వెళ్లి చూసింది. ఆ ఇంట్లోని దూలానికి చీరతో ఉరుసుకొని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు. గోవింద మద్యానికి బానిసై తరచూ తాగుతుండేవాడని స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు హెచ్‌సీ చెప్పారు.

రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

కశింకోట, మే 15: రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున ఇక్కడి నర్సింగబిల్లి- ఎలమంచిలి రైల్వే స్టేషన్ల ట్రాక్ మధ్యలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి తుని రైల్వే పోలీసు స్టేషన్ ఎస్ఐ షేక్ అబ్దుల్ మారూఫ్ తెలిపిన వివరాలివి. బుధవారం తెల్లవారుజామున ఆరు గంటల సమయంలో ఓ రైలు బండి నుంచి ప్రమాదవశాత్తు జారి పడి 35 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడన్నారు. ఇతడు నేరేడుపండు రంగు పైన పచ్చరంగు నిలువుచారలుగల చొక్కా, నలుపు రంగు పుల్‌ప్యాంటు ధరించి ఉన్నాడన్నారు. ఇంతకు మించి ఇతనికి సంబంధించిన ఎటువంటి ఆధారాలు లేవని తెలిపారు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ఆస్పత్రిమార్చురీకి తరలించి, కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నక్కపల్లి, మే 15: మండలంలోని వెదుళ్లపాలెం హైవే జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్టు ఇక్కడి పోలీసులు తెలిపారు. ఒడిశాలోని పారదీప్‌నకు చెందిన గవ్వల తాతయ్య (29) రాజయ్యపేటలో ఉన్న బంధువుల ఇంటికి ఇటీవల వచ్చాడు. ఈ నెల 13వ తేదీ రాత్రి వెదుళ్లపాలెం వద్ద నక్కపల్లి నుంచి తుని వెళ్తున్న మార్గంలో తాతయ్య నడిచివెళ్తుడగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. వెంటనే అతనిని విశాఖ కేజీహెచ్‌కు తరలించగా, చికిత్సపొందుతూ మరణించినట్టు పోలీసులు చెప్పారు. కేసు దర్యాప్తులో ఉందన్నారు.

బొగ్గు లారీని ఢీకొన్న మరో లారీ

- తప్పిన పెనుప్రమాదం
- డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- లంకెలపాలెం కూడలి ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఘటన


ప్రమాదంలో ధ్వంసమైన బొగ్గు లారీ క్యాబిన్

లంకెలపాలెం, మే 15: జాతీయ రహదారి లంకెలపాలెం కూడలి ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద బుధవారం తెల్లవారుజామున పెనుప్రమాదం తప్పింది. బొగ్గు లారీని మరొక లారీ బలంగా ఢీకొంది. ఈ ఘటనలో బొగ్గు లారీ క్యాబిన్ ధ్వంసం కాగా, డ్రైవర్ తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఇందుకు సంబంధించి పరవాడ పోలీసులు తెలిపిన వివరాలివి. కశింకోట మండలం బయ్యవరం నుంచి పెదగంట్యాడ మండలంలోని హిందుజా పవర్ ప్లాంట్‌కు బొగ్గుతో లారీ బయలుదేరింది. లంకెలపాలెం కూడలిలోని సిగ్నల్స్ వద్ద మలుపు తిరుగుతుండగా, గాజువాక నుంచి అనకాపల్లి వస్తున్న లారీ వేగంగా వచ్చి బొగ్గు లారీని బలంగా ఢీకొంది. ఈ ధాటికి బొగ్గు లారీనుంచి క్యాబిన్ విడిపోయి పూర్తిగా ధ్వంసమైంది. క్యాబిన్ లోపల ఉన్న డ్రైవర్ కాకర శివకృష్ణ గాయపడ్డాడు. స్థానికులు అతనిని బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ప్రమాదం జరిగిన సమయంలో ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. కాగా, తీవ్రంగా గాయపడిన డ్రైవర్ శివకృష్ణ మాడుగుల ప్రాంతానికి చెందినవాడు. ఈ మేరకు పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పలు రైళ్లు రద్దు..
మరికొన్ని రీషెడ్యూల్

విశాఖపట్నం, మే 15:

విజయవాడ డివిజన్ పరిధిలో భద్రతా నిర్మాణ పనులు సాగుతున్న నేపథ్యంలో పలు రైళ్లను రద్దు చేసినట్టు వాల్తేరు డివిజన్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఈనెల 15 నుంచి 26వ తేదీ వరకు విశాఖ-విజయవాడ మధ్య రాకపోకలు సాగించే ఉదయ్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు (22701/22702), గుంటూరు-విశాఖ సింహాద్రి ఎక్స్‌ప్రెస్ (17239), రాజమండ్రి-విశాఖ (07466), విశాఖ-రాజమండ్రి (07467) రద్దు కాగా, విశాఖ-గుంటూరు ఎక్స్‌ప్రెస్ (17240) ఈనెల 16 నుంచి 27వ తేదీ వరకు రద్దు చేసినట్టు డీసీఎం పేర్కొన్నారు.

ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రీ షెడ్యూల్

విశాఖ నుంచి లోకమాన్య తిలక్ టెర్మినల్ (ఎల్‌టీటీ) వెళ్లే 18519 నంబరు గల ఎక్స్‌ప్రెస్ రైలును సాంకేతిక కారణాల వల్ల బుధవారం (15న) రీ షెడ్యూల్ చేశారు. దీంతో బుధవారం రాత్రి 11.20 గంటలకు విశాఖ నుంచి వెళ్లాల్సిన ఈ రైలు, గురువారం ఉదయం 6.30 గంటలకు బయలుదేరుతుందని రైల్వే అధికారులు తెలిపారు. అలాగే విశాఖ-నాందేడు (20811) ఎక్స్‌ప్రెస్ రైలును కూడా బుధవారం రీ షెడ్యూల్ చేశారు. రాత్రి 8.00 గంటలకు విశాఖలో బయలుదేరాల్సిన ఈ రైలు రాత్రి 11.20 గంటలకు (రెండు గంటల 30 నిమిషాలు ఆలస్యంగా) బయలుదేరింది. వీటితోపాటు విశాఖ మీదుగా నడిచే తంబరం-సంత్రాగచ్చి అయోధ్య ఎక్స్‌ప్రెస్ (22842), సంత్రాగచ్చి-సికింద్రాబాద్ స్పెషల్ (07222), బ్రహ్మపూర్-సికింద్రాబాద్ స్పెషల్ (07036) రైళ్లను బుధవారం రీ షెడ్యూల్ చేసి నడిపించారు.

దువ్వాడ మీదుగా భువనేశ్వర్-యలహంక ప్రత్యేక రైలు

వేసవి ప్రయాణికుల సౌకర్యార్థం వయా దువ్వాడ మీదుగా భువనేశ్వర్-యలహంక మధ్య ప్రత్యేక రైలు ప్రవేశపెడుతున్నట్టు కె.సందీప్ తెలిపారు. 02811 నంబరు గల రైలు జూన్ ఒకటి నుంచి 29 వరకు ప్రతి శనివారం రాత్రి 7.15 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి మర్నాడు ఉదయం తెల్లవారుజామున 1.53 గంటలకు దువ్వాడ చేరుతుంది. రాత్రి 11.55 గంటలకు యలహంక చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 02812 నంబరు గల రైలు జూన్ మూడు నుంచి జూలై ఒకటి వరకు ప్రతి సోమవరం ఉదయం 5.00 గంటలకు యలహంకలో బయలుదేరి మర్నాడు ఉదయం 4.30 గంటలకు దువ్వాడ చేరుతుంది. ఇక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు భువనేశ్వర్ వెళుతుంది. ఈ సర్వీసులు కుర్దారోడ్డు, శ్రీకాకుళం రోడ్డు, రాజమండ్రి, విజయవాడ, ధర్మవరం మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	135.00
లైవ్ ధర	155.00
విత్ స్కిన్	280.00
స్కిన్ లెస్	290.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

ఎండుతున్న ఎర్రిగెడ్డ రిజర్వాయర్

- ఆందోళన చెందుతున్న ఆయకట్టు రైతులు
- గేట్లు పాడవ్వడం, కాలువలకు సిమెంట్ లైనింగ్ లేక నీరు వృథాగా
- నాలుగు దశాబ్దాలుగా పూడిక తీయించలేదని ఆవేదన

ఎండలు మండుతుండడంతో తగ్గుతున్న నీటి నిల్వలు


మర్రిపాలెంలో అడుగంటిన ఎర్రిగెడ్డ రిజర్వాయర్

నాతవరం, మే 15:
మండలంలో పలుచోట్ల ఎండల ధాటికి సాగునీటి వనరులు అడుగంటుతుండడంతో అన్నదాతలు ఆందోళ చెందుతున్నారు. మర్రిపాలెంలో మూడొందల ఎకరాలకు నీరు అందించే ఎర్రిగెడ్డ రిజర్వాయర్ ప్రస్తుతం ఇదే దుస్థితిలో ఉంది. దీంతో ఈ రిజర్వాయర్ దిగువ ఆయకట్టు రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ ఏడాది సరిగా వర్షాలు కురవకపోవడం, ప్రస్తుతం రిజర్వాయర్‌లో ఉన్న కొద్దిపాటి నీరు మండుతున్న ఎండలకు రోజు రోజుకు అడుగంటుతుండడంతో ఆయకట్టు రైతులు అయోమయానికి గురవుతున్నారు. రిజర్వాయర్‌లో నీరు ఎక్కువగా ఉన్నప్పుడు దిగువ బావులలో, గెడ్డలలో నీరు ఉండేదని, ఇప్పుడునీరు అడుగంటడంతో బావులలో నీరు చాలా వరకు ఇంకిపోయిందని రైతులు చెపుతున్నారు. 1984లో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయంలో మర్రిపాలెంలో మెట్టప్రాంత రైతులకు సాగునీరు అందించాలన్న ఉద్దేశ్యంతో ఆనాటి ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు కృషితో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కోటి రూపాయల నిధులు మంజూరు చేశారు. దీంతో నలభై ఎకరాలలో ఎర్రిగెడ్డ రిజర్వాయర్‌ను నిర్మించారు. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాల నీరు కొండగెడ్డల ద్వారా చేరడంతో ఈ ఎర్రిగెడ్డ రిజర్వాయర్ నిండుతుంది. దీంతో దిగువ ఉన్న ఆయకట్టు రైతులు ఖరీఫ్ పంట పండించేవారు. అయితే ఈ రిజర్వాయర్ గేట్లు దెబ్బతిన్నడంతో పాటు కాలువలకు సిమెంట్ లైనింగ్ లేకపోవడంతో సాగునీరు వృథాగా పోతోందని రైతులు మొరపెట్టుకోవడంతో గత టీడీపీ ప్రభుత్వ హయంలో అయ్యన్నపాత్రుడు కోటి రూపాయలు మంజూరు చేశారు. ఈ నిధులతో రిజర్వాయర్ గేట్లకు మరమ్మతులు, కాలువల సిమెంటు లైనింగ్ పనులను చేపట్టారు. అయితే రిజర్వాయర్ మెయిన్‌గేటు తలుపు కొంతమేర దెబ్బతినడంతో పుష్కలంగా నీరు ఉన్నప్పుడు బయటకు వృథాగా పోతుందని ఆయకట్టు రైతులు చెపుతున్నారు. ఈ గేటుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని వారంతా కోరుతున్నారు. అలాగే ఆ రిజర్వాయర్ నిర్మించిన నలభై సంవత్సరాలలో పూడిక తీయకపోవడం వల్ల నీటి నిల్వలు తగ్గిపోతున్నాయని ఆయకట్టు రైతులు అంటున్నారు. ప్రస్తుతం ఈ రిజర్వాయర్‌లో నీరు అడుగంటి ఉందని, ఇటువంటి తరుణంలో పూడికతీత పనులు చేపడితే ఎటువంటి ఇబ్బందులు ఉండదని రైతులు సూచిస్తున్నారు. ఈ దిశగా అధికారులు కృషి చేయాల్సిందిగా అంతా కోరుతున్నారు.


రిజర్వాయర్ మెయిన్‌గేటు కొంత మేర పాడవడంతో నీరు ఉన్నప్పుడు ఇక్కడే నుంచి బయటకు వృథా

మెయిన్‌గేటు తలుపు బాగుచేయాలి



మర్రిపాలెం ఎర్రిగెడ్డ రిజర్వాయర్ మెయిన్ గేటు తలుపు కొంతమేర దెబ్బతినడంతో నీరు పుష్కలంగా ఉన్నప్పుడు బయటకు వృథాగా పోతుంది. ప్రస్తుతం ఎండలకు రిజర్వాయర్ నీరు అడుగంటి ఉంది. ఇటువంటి సమయంలో రిజర్వాయర్ గర్భంలో పేరుకుపోయిన పూడికను తొలగిస్తే రైతులకు చాలా మేలు జరుగుతుంది. ఈ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. **- అల్లు స్వామినాయుడు,** సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు, మర్రిపాలెం

గ్రామాల్లో తాగునీటి కష్టాలపై గగ్గోలు

- వాడీవేడిగా అనకాపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం
- సమస్యలపై గళమెత్తిన సభ్యులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సూరిబాబు

తుమ్మపాల, మే 15 : వేసవి కారణంగా గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు గగ్గోలు పెట్టారు. అనకాపల్లి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ గొర్లి సూరిబాబు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటైంది. ఈ సందర్భంగా తాగునీరు, విద్యుత్ సమస్యలపై సభ్యులు గళమెత్తారు. బవులవాడ ఎంపీటీసీ విజయ్ మాట్లాడుతూ తమ గ్రామంలో తాగునీటి సమస్యపై గత మూడు సర్వసభ్య సమావేశాల్లో ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకునేవారు కరువయ్యారని ఆరోపించారు. పిసినికాడ సర్పంచ్ యల్లపు రమేష్, వెంకుపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావులు మాట్లాడుతూ తమ గ్రామాల్లో తాగునీటి సమస్యపై నిప్పులు చెరిగారు. అలాగే వేసవిలో విద్యుత్ సమస్యపై తుమ్మపాల ఎంపీటీసీలు చదరం నాగేశ్వరరావు, పంచదార్ల కన్నారావులు అధికారులను నిలదీశారు. వేళాపాళా లేకుండా విద్యుత్ కోతలు విధిస్తున్నారని, లోవోల్టేజీ సమస్య అధికంగా ఉందని వాపోయారు. ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ నేటి వరకు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పంచాయతీ కార్యాలయాల విద్యుత్ బిల్లులు చెల్లించినప్పటికీ అధికారులు కనెక్షన్లు కట్ చేశారని పలువురు మండిపడ్డారు. ఈ అంశానికి సంబంధించి విచారణ చేపట్టాలని కోరారు. అలాగే పెద్ద సంఖ్యలో గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు నెలకొన్నప్పటికీ సదరు అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనంతరం ఎంపీపీ సూరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. గత మూడు సర్వసభ్య సమావేశాలకు హాజరు కాని అధికారుల పై చర్యలకు రంగం సిద్ధం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ భీశెట్టి వరహా సత్యవతి, వైస్ ఎంపీపీలు విల్లూరి సూర్యకుమారి, అయితా ఆనందరామ్, ఎంపీడీవో మోహన్‌కుమార్‌లతో పాటు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

చినుకు పడితే 'పేట' మెయిన్‌రోడ్డు చెరువే!

- కాలువల్లేక మెయిన్ రోడ్డుకు ఇరువైపులా నిలిచిపోతున్న నీరు
- వర్షం పడితే రోజుల తరబడి బురదమయం
- రాకపోకలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు


చిత్రమందిర్ సెంటర్‌లో వర్షపునీరు కారణంగా దుస్థితి (ఫైల్)

పాయకరావుపేట, మే 15 : పట్టణంలోని మెయిన్ రోడ్డును గత ఏడాది అభివృద్ధి చేసిన అధికారులు, ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి కాలువలు నిర్మించక పోవడంతో రోడ్డుపై వర్షపునీరు నిలిచిపోతోంది. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాయకరావుపేట మెయిన్ రోడ్డును గత ఏడాది సుమారు రూ.1.9 కోట్లు వీఎంఆర్‌డీఏ నిధులలో పునర్నిర్మించిన అధికారులు, రోడ్డుకు ఇరువైపులా నూతనంగా కాలువలు నిర్మించలేదు సరికదా కనీసం వర్షపు నీరు పోయేందుకు కచ్చా కాలువలు కూడా ఏర్పాటు చేయలేదు. పైగా గతంలో మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువలపై పలుచోట్ల వ్యాపార సంస్థలు సిమెంట్ దిమ్మలతో పూర్తిగా మూసివేయడంతో శుభ్రం చేసే వీలులేక పూడిక పేరుకుపోయింది. దీంతో నీరు సరిగా ముందుకు పారలేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా నిత్యం రద్దీగా ఉండే గౌతమ్ సెంటర్, చిత్రమందిర్ సెంటర్, స్టేట్‌బ్యాంకు, లక్ష్మి థియేటర్ తదితర ప్రాంతాల్లో రోడ్డు ఇరువైపులా వర్షపు నీరు నిలిచిపోయి ఆయా ప్రాంతాలు బురదగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి, కాలువలు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. అంతవరకు వర్షపునీరు పోయేందుకు తాత్కాలికంగా రహదారికి ఇరువైపులా కచ్చా కాలువలు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సంక్షోభంలో విశాఖ ఉక్కు

- భారీగా పడిపోయిన ఉత్పత్తి
- నెల రోజులు దాటినా అందని బొగ్గు
- అదానీ పోర్టులో చిక్కుకుపోయిన రూ.600 కోట్ల నిల్వలు
- ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి
- మార్చి విద్యుత్ బకాయిలు రూ.68.43 కోట్లు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం స్టీల్ ప్లాంటు సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయి. అదానీ గంగవరం పోర్టులో ఏప్రిల్ 12న నిర్వాసిత కార్మికులు చేపట్టిన సమ్మె నెల రోజులకు పైగా కొనసాగుతోంది. దీని ఫలితంగా స్టీల్ ప్లాంటుకు పోర్టు నుంచి బొగ్గు, లైమ్‌స్టోన్ సరఫరా నిలిచిపోయింది. ఎక్కడెక్కడి నుంచో రూ.600 కోట్ల అప్పులు తెచ్చి ఆస్ట్రేలియా, అమెరికా దేశాల నుంచి స్టీల్ ప్లాంటు యాజమాన్యం కోకింగ్ కోల్ తెప్పించుకుంటే అది పోర్టులో చిక్కుకు పోయింది. స్టీల్‌ప్లాంటుకు నష్టం జరగకుండా బొగ్గు పంపాలనుకుంటే అదానీకి నిమిషాలపై పని. కానీ కార్మికుల సమ్మెను సాకుగా చూపించి ప్రయోజనం పొందాలని ప్రయత్నించడం వల్ల చర్చలు కూడా సవ్యంగా నిర్వహించడం లేదు. స్టీల్ అధికారుల సంఘం హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చినా వాటినీ పట్టించుకోవడం లేదు. సమస్యను దీర్ఘకాలంపాటు సాగదీసి విశాఖ స్టీల్‌ప్లాంటును నష్టాల్లో ముంచేయడానికి అన్ని శక్తులూ తెర వెనుక నుంచి పనిచేస్తున్నాయని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సమక్షంలో చర్చలు నిర్వహించాలని కార్మికులు కోరుతుంటే..దానికి పోర్టు యాజమాన్యం చొరవ చూపడంలేదు. ఎన్నికల విధుల్లో ఉన్నందున కలెక్టర్, కమిషనర్ ఈ సమస్యను పట్టించుకోలేదంటే కొంతవరకు ఉక్కు కార్మిక సంఘాలు విశ్వసించాయి. ఇప్పుడు అన్ని రకాల పనిఒత్తిళ్లు తగ్గిపోయినా జిల్లా అధికారులు ప్లాంటు సమస్య పరిష్కారానికి ముందుకు రాకపోవడంపై అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు.

భారీగా పడిపోయిన ఉత్పత్తి

స్టీల్‌ప్లాంటులో నెలకు రూ.2,500 కోట్ల విలువైన ఉత్పత్తులు తయారవుతాయి. రోజుకు సగటున 20 వేల టన్నుల స్టీల్ తయారుచేస్తారు. బొగ్గు, ఇతర ముడిపదార్థాలు అందుబాటులో లేకపోవడం వల్ల గత ఏప్రిల్ నెలలో రూ.1,250 కోట్ల విలువైన స్టీల్‌నే తయారుచేశారు. వివిధ వర్గాల నుంచి రూ.800 కోట్ల వరకు అడ్వాన్సులు తీసుకోవడంతో వారంతా 70 శాతానికి పైగా ఉత్పత్తులు తీసుకుపోయారు. స్టీల్ నిల్వలు కూడా పడిపోయాయి. మే నెలకు వచ్చేసరికి ఉత్పత్తి మరీ తగ్గిపోయింది. ఈ నెల 14వ తేదీ నాటికి 70 వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేశారు. వాస్తవానికి వేయి కోట్ల రూపాయలకుపైగా విలువైన ఉత్పత్తులు తయారు చేయాల్సి ఉండగా కేవలం రూ.370 కోట్ల విలువైన ఉత్పత్తులే తయారయ్యాయి. అదానీ పోర్టు కారణంగా స్టీల్‌ప్లాంటుకు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. దీనికి బాధ్యత వహిస్తూ నష్టపరిహారం ఇవ్వాల్సి ఉన్నా..అది తనకు వర్తించదంటూ 'మెజ్యూర్' నోటీసు జారీచేసింది. ప్రకృతి కారణంగా జరిగే నష్టాలకు వర్తించే 'మెజ్యూర్'ను ఈ సమ్మెకు ఆపాదిస్తూ తాము నష్ట పరిహారం ఇవ్వబోమని అదానీ పోర్టు మొండికేసింది.

జీతాలు లేవు...విద్యుత్ బిల్లులు లేవు

సరైన ఉత్పత్తి, అమ్మకాలు లేకపోవడంతో ఏప్రిల్ నెల జీతాలు ఇప్పటివరకు స్టీల్‌ప్లాంటు ఇవ్వలేకపోయింది. ఉద్యోగులు, కార్మికులు అందరికీ కలిపి నెలకు రూ.84 కోట్ల వరకు జీతాలుగా ఇవ్వాల్సి ఉంది. గత నెలలో కూడా చేతిలో నగదు నిల్వలు లేకపోవడంతో రెండు వాయిదాల్లో జీతాలు చెల్లించింది. ఈ నెల 15వ తేదీ వచ్చినా రూపాయి కూడా ఉద్యోగులకు ఇవ్వలేదు. ఇదిలా ఉంటే విద్యుత్ బిల్లుల భారం పెరిగిపోయింది. మార్చి నెలకు సంబంధించిన బిల్లు, డిమాండ్ చార్జీలు కలిపి రూ.68.43 కోట్లు బకాయి ఉందని, రెండు రోజుల్లో చెల్లించకపోతే సరఫరా నిలిపివేస్తామంటూ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నోటీసు జారీ చేసింది. తక్షణమే కలెక్టర్, పోలీస్ కమిషనర్ కల్పించుకొని కార్మికులతో చర్చలు ఏర్పాటు చేసి, స్టీల్‌ప్లాంటుకు బొగ్గు, లైమ్‌స్టోన్ అందించే దిశగా చర్యలు చేపట్టాలని కార్మిక, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

నిప్పులు చెరిగిన భానుడు

- వాతావరణంలో మార్పుతో నాలుగైదు రోజులుగా కాస్త చల్లదనం
- మళ్లీ ఎండల తీవ్రత కొనసాగడంతో జనం ఉక్కిరిబిక్కిరి


నిర్మానుష్యంగా మారిన పరవాడ ప్రధాన రహదారి

పరవాడ, మే 15 : గత నాలుగైదు రోజులుగా కాస్త శాంతించిన భానుడు బుధవారం మళ్లీ నిప్పులు చెరిగాడు. ఉదయం తొమ్మిది గంటల నుంచే ఎండ తీవ్రత ఆరంభమైంది. సాయంత్రం నాలుగు గంటల వరకు ఇదే పరిస్థితి నెలకొంది. ఎండ వేడి ధాటికి మధ్యాహ్నం పన్నెండు గంటల ప్రాంతంలో పరవాడ పరిసర ప్రాంతాల్లో రహదారులు బోసిపోయి కనిపించాయి. దీనికితోడు వడగాల్పులు మరింత ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఈ కారణంగా పిల్లలు, వృద్ధులు అల్లాడిపోయారు. నిత్యం రద్దీగా ఉండే పరవాడ ప్రధాన రహదారిపై జనసంచారం అంతంత మాత్రంగానే కనిపించింది. స్థానిక సంతబయలు వద్ద నిర్మానుష్య వాతావరణం నెలకొంది. వాతావరణంలో మార్పుల కారణంగా గత నాలుగైదు రోజులుగా కాస్త చల్లగానే ఉన్నప్పటికీ మళ్లీ ఎండలు ముదురుతుండడం, మరికొద్ది రోజుల్లో రోహికార్తె ప్రారంభం కానుండడంతో పరిస్థితి ఎలా ఉంటుందోనని పలువురు ఆందోళన చెందుతున్నారు.

సింహాద్రి ఎన్టీపీసీకి గ్రీన్ లీఫ్ ప్లాటినం అవార్డు



సింహాద్రి ఎన్టీపీసీకి దక్కిన అవార్డు

పరవాడ, మే 15 : పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తున్నందుకు సింహాద్రి ఎన్టీపీసీకి గ్రీన్‌లీఫ్ ప్లాటినం అవార్డు -2023 వరించింది. ఢిల్లీలోని అపెక్స్ ఇండియా ఫౌండేషన్ యాజమాన్యం ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్‌లో భాగంగా సోమవారం సంస్థ గ్రీన్‌లీఫ్ ప్లాటినం అవార్డు అందజేసినట్టు సింహాద్రి ఎన్టీపీసీ పీఆర్‌వో అఖిలేష్ త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డుకు సింహాద్రి ఎన్టీపీసీ వరుసగా మూడోసారి ఎంపిక కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పచ్చదనం, పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పేందుకు సింహాద్రి యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని ఆయన వివరించారు.

కూటమిపై ప్రజాభిమానం మరువలేనిది

- కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్


ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్

కొత్తూరు, మే 15: కూటమి విజయాన్ని కోరుతూ ప్రజలు చూపిన అభిమానం మరువలేనిదని ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా తనను ప్రకటించిన నాటి నుంచి బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తనపట్ల ఎనలేని అభిమానాన్ని చూపారని పేర్కొన్నారు. తన విజయాన్ని కోరుతూ పగలు, రాత్రి తేడా లేకుండా కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు తానెప్పుడూ రుణపడి ఉంటానని, తాను విజయం సాధించిన తరువాత అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసి ప్రజల అభిమానాన్ని మరింత చూరగొంటానని వివరించారు.

దాడి ఘటనలో తొమ్మిది మందిపై కేసు

నర్సీపట్నం అర్బన్, మే 15: మండలంలోని ధర్మసాగరం గ్రామంలో మాజీ వలంటీర్‌పై దాడిచేసిన తొమ్మిది మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్ఐ భీమరాజు తెలిపారు. మాజీ వలంటీర్ పునుమూరి రాజాలక్ష్మి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటరు స్లిప్పులు పంపిణీ చేయడంతో గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నేతలు మంగళవారం రాత్రి దాడి చేసి అసభ్యకరంగా ప్రవర్తించారంటూ ఫిర్యాదు అందిందని చెప్పారు. ఈ మేరకు తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.

కేజీహెచ్ సూపరింటెండెంట్
డాక్టర్ అశోక్‌కుమార్‌కు గుండెపోటు

విశాఖపట్నం, మే 15 (ఆంధ్రజ్యోతి): కింగ్ జార్జ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్‌కు బుధవారం ఉదయం గుండెపోటు వచ్చింది. ఆస్పత్రిలో ఉండగానే ఆయనకు నొప్పి రావడంతో అప్రమత్తమైన అధికారులు క్యాజువాలిటీలో పేస్‌మేకర్ వేశారు. అనంతరం కేర్ ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం సూపరింటెండెంట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. గురువారం సర్జరీ చేయనున్నట్టు తెలిసింది. ఇదిలావుంటే ఐదు రోజుల కిందట కేజీహెచ్‌లో వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ వ్యవహారంలో సూపరింటెండెంట్‌ను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వివరణ కోరినట్టు చెబుతున్నారు.

వెల్లివిరిసిన చైతన్యం ఓటైంది

» గత ఎన్నికల కంటే పలు మండలాల్లో పెరిగిన పోలింగ్ శాతం » వివరాలు వెల్లడించిన అధికారులు » కొత్త ఓటర్లలో కనిపించిన కొంగొత్త ఉత్సాహం



ఓ వైపు వైసీపీ సర్కారుపై వ్యతిరేకత.., మరోవైపు విభజిత రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తును కల్పించే సమర్థ నాయకత్వం రావాలన్న ఆకాంక్ష.. వెరసి సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అనేక మండలాల్లో ఉరకలేసే ఉత్సాహంతో జనం ఓట్లు వేశారు. దీంతో ఈ ఓటరు దేవుళ్ల పట్టం కట్టేది ఎవరికి అన్న ఉత్కంఠ అందరి మదిలో నెలకొంది. ఇందుకు తెరపడాలంటే దాదాపు మరో ఇరవై రోజుల పాటు నిరీక్షించక తప్పని పరిస్థితి.



ఎలమంచిలిలో ఓటు వేసేందుకు బారులుతీరిన జనం (ఫైల్)

కశింకోట, మే 15 : మండలంలోని సోమవా రం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 84.60 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 71 పోలింగ్ కేంద్రాల పరిధిలో 56,226 మంది ఓటర్లు ఉండగా వారిలో 47, 569 మంది తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. తేగాడ గ్రామం-1లో 899 మంది ఓటర్లకు 785 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. తేగాడ-2లో 759కి 664, తేగాడ-3లో 759కి 664, చరకాంలో 857కి 769, ఇ.చౌడువాడ-1లో 734కి 626, కన్నూరుపాలెంలో 734కి 628, ఇ.చౌడువాడ-2లో 912కి 785 , సుందరయ్యపేట-1లో 1050కి 975, సుందరయ్యపేట-2లో 319కి 289, అడ్డాంలో 673కి 573, మోసయ్యపేటలో 529కి 479, గోకివానిపాలెంలో 408కి 370, అచ్చెర్ల-1 613కి 541 , అచ్చెర్ల -2లో 584కి 520, సింగవరంలో 589కి 544, బంగారయ్యపేట-1లో 670కి 611 , బంగారయ్యపేట-2లో 663కి 585, గురుగు భీమవరంలో 955కి 882, నర్సింగబిల్లి-1లో 754కి 630, నర్సింగబిల్లి-2లో 623కి 522, అచ్చుతాపురంలో 712కి 641, నూతనగుంటపాలెంలో 1152కి 1042, ఏనుగుతుని-1లో 684కి 623, ఏనుగుతుని-2లో 659కి 583 , సోమవరంలో 810కి 728, సోమవరం-2లో 760కి 681, ఏఎస్‌పేట-1లో 841కి 766 , ఏఎస్.పేట-2లో 834కి 756, జట్టపురెడ్డితుని -1లో 638కి 551, జట్టపురెడ్డితుని-2లో 548కి 467 మంది ఓటు వేశారు. అలాగే, చింతలపాలెం-1లో 692కి 621, చింతలపాలెం-2లో 655కి 597, గొబ్బూరులో 676కి 572, తాళ్లపాలెం -1లో 911కి 757, తాళ్లపాలెం -2లో 958కి 795, తాళ్లపాలెం -3లో 864కి 755, ఉగ్గినపాలెం-1లో 905కి 755, ఉగ్గినపాలెం-2లో 769కి 667, పరవాడపాలెంలో 1106కి 955, బుచ్చెయ్యపేట-1లో 1106లో 955 , బుచ్చెయ్యపేట-2లో 1001కి 900, కొత్తపల్లిలో 666కి 604, కొత్తపల్లి-2లో 611కి 543 , పేరంటాలపాలెంలో 562కి 505, జోగారావుపేటలో 617కి 576, వెదురుపర్తి-1లో 904కి 779, వెదురుపర్తి-2లో 954కి 833, కశింకోట-1 నుంచి 17 పోలింగ్ బూత్‌లలో 699కి 495, 603కి 464, 1175కి 976, 1116కి 613, 604కి 433, 601కి 443, 1138కి 817 , 920కి 724, 925కి 727, 1250కి 993, 568కి 432, 637కి 475, 651కి 525, 647కి 550, 746కి 636, 777కి 689, 970కి 762, తేగాడ-1 లో 645కి 582, తేగాడ -2లో 670కి 607 , బయ్యవరం-1లో 1384కి 1099, బయ్యవరం-2లో 1410కి 1123, రామన్నపాలెంలో 543కి 419 , జమ్మాదులపాలెం-1లో 950కి 828, జమ్మాదులపాలెం-2లో 942కి 805, విస్సన్నపేటలో 1082కి 858మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సబ్బవరంలో 83.24 శాతం

» 2019 కంటే 0.47శాతం...

సబ్బవరం : సార్వత్రిక ఎన్నికల్లో సబ్బవరం మండలంలోని 68 పోలింగ్ కేంద్రాల పరిధిలో 83.24 శాతం పోలింగ్ నమోదైంది. ఇక్కడ మొత్తం 59464 మంది ఓటర్లు ఉండగా 49,501 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2019 ఎన్నికల్లో కంటే 0.47 శాతం తగ్గింది. గ్రామాల వారీగా పోలైన ఓట్ల వివరాలు. బంగార మ్మ పాలెం-1లో 946 మంది ఓటర్లకు 795 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బూత్-2లో 860కి 749, ఆర్వీఅగ్రహారం-3లో 1000కి 906, వంగలి-4లో 976కి 872, బూత్-5లో 723కు 675, అంతకా పల్లి-6లో 720కి 630, బూత్-7లో 575కు 507, రావలమ్మపాలెం-8లో 1116కి 1030, బూత్-9లో 1138 ఓట్లకి 1030 ఓట్లు పోలయ్యాయి. అయ్య న్నపాలెం-10 లో 492కి 432, ఎల్లుప్పి-11లో 413కు 379, మర్రిపాలెం-11లో 442కి 402, బోదివలస- 13 లో 927కి 824, బుదిరెడ్లపాలెం-14లో 374కి 339 ఓట్లు, గుల్లేపల్లి-15లో 939కి 831, బూత్16లో 922కి 803, బూత్ 17లో 892కి 824, మొగ లిపురం18లో 1124కి 967, బూత్- 19లో 1084కి 949, బూత్- 20లో 722కి 637, మలునాయుడుపాలెం-21లో 973కి 813, బూత్-22లో 1000కి 807, బూత్- 23లో 920కి 765 ఓట్లు పోలయ్యాయి. అమృతపురం- 24లో 1008కి 853, బూత్-25లో 1001కి 891, చింతగట్లఅగ్రహారం-26లో 356కి 308, తవ్వాని పాలెం బూత్- 27లో 1080కి 774, బూత్-28లో 1033కి 750, ఇరువాడ బూత్-29లో 772కి 667, బూత్-30లో 688కి 596, సబ్బవరం బూత్- 31లో 1293కి 838, బూత్-32లో 1262కి 839, బూత్-33లో 901కి 617, బూత్- 34లో 991కి 815, బూత్- 35లో 1312కి 1024మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అదేవిధంగా బూత్36లో 1008కి 797 ఓట్లు, బూత్37లో 908కి 658, బూత్ 38లో 1007కి 792, బూత్ 39లో 746కి 609, ఆదిరెడ్డిపాలెం బూత్ 40లో 1098కి 920, గొటివాడ బూత్ 41లో 801కి 727, బూత్42లో 754కి 687, గాలిభీమవరం బూత్43లో 463కి 422, జాగార వువానిపాలెంలో బూత్44లో 455కి 410, టెక్కలిపాలెం 45లో 784కి 707, బూత్46లో 690కి 619, పెదయాతపాలెం 47లో 839కి 732, చినయాతపాలెంలో 48లో 610కి 536, ఆరిపాక బూత్ 49లో 895కి 728, లగిశెట్టిపాలెం బూత్50లో 783కి 639 ఓట్లు పోలయ్యాయి. అలాగే, నల్లరేగులపాలెం బూత్ 51లో 648కి 568 , నారపాడు బూత్ 52 లో 539కి 497, బలిజపాలెం బూత్ 53లో 620కి 542, బూత్ 54లో 685కి 599, బాటజంగాలపాలెం బూత్ 55లో 810కి 743, బూత్56లో 562కి 431, ఎరుకు నాయుడుపాలెం బూత్ 57లో 940కి 869, అసకపల్లి బూత్ 58లో 1174కి 992, బూత్ 59లో 1056కి 898, పైడివాడ బూత్ 60లో 874కి 842 ఓట్లు అత్యధికంగా(96.34 శాతం) పోలయ్యాయి. గొల్లలపాలెం బూత్61లో 1111కి 863, బూత్ 62 లో 715కి 640, పైడివాడఅగ్రహారంలో బూత్ 63లో 1030కి 942, నంగినారపాడులో బూత్ 64లో 1012కి 771, గంగవరం బూత్ 65లో 717కి 579, వెదుళ్లనరవ బూత్ 66లో 1469కి 831, బూత్ 67లో 1417కి 1042, బూత్68 లో 1325 మందికి 734 ఓట్లు (అత్యల్పంగా 55.40 శాతం) పోలయ్యాయి.

'పేట' మండలంలో 78.57 శాతం పోలింగ్

పాయకరావపేట, మే 15 : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్‌లో పాయకరావుపేట మండలంలో 78.57 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం 24 పంచాయతీలో 79,476 మంది ఓటర్లు ఉండగా, 62,449 (78.57శాతం) మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాయకరావుపేట పట్టణంలో 23,405 మంది ఓటర్లుండగా 15,321 (65.46శాతం) మంది మాత్రమే ఓటు వేశారు. సీతారాంపురంలోని 55వ పోలింగ్ కేంద్రంలో అత్యధికంగా 92.34 శాతం, పాయకరావుపేట ఎల్‌టీ కాలనీలోని 80వ పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 47.98 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో అత్యధిక పోలింగ్ కేంద్రాల్లో 80 శాతానికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక మండలంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ సరళి ఇలా ఉంది. పట్టణంలోని 58వ పోలింగ్ స్టేషన్‌లో 1017 మందికి 579 మంది, 59లో 909 మందికి 554, 60లో 904 మందికి 540, 61లో 734 మందికి 511, 62లో 1268 మందికి 711 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 63వ పోలింగ్ కేంద్రంలో 798 మందికి 549, 64లో 753 మందికి 538, 65లో 785 మందికి 596, 66లో 593 మందికి 419, 67లో 890 మందికి 615, 68లో 847 మందికి 520, 70లో 1146 మందికి 673 మంది ఓట్లు వేశారు. 71లో 864 మందికి 541, 72లో 968 మందికి 590, 73లో 910 మందికి 499, 74లో 975 మందికి 681, 75లో 530 మందికి 416, 76లో 780 మందికి 616, 77లో 787 మందికి 534, 78లో 1057 మందికి 812, 79లో 774 మందికి 613, 80లో 744 మందికి 357 మంది ఓటు హక్కు వినియోగించకున్నారు. 81వ పోలింగ్ కేంద్రంలో 796 మందికి, 490, 82లో 883 మందికి 541, 83లో 876 మందికి 563, 84లో 808 మందికి 540 మంది ఓట్లు వేశారు. ఇక నామవరంలోని 53వ పోలింగ్ స్టేషన్‌లో 1122 మందికి 917, 54లో 1139 మందికి 935, పీఎల్‌పురంలోని 55వ పోలింగ్ కేంద్రంలో 914 మందికి 844, 56లో 1133 మందికి 947, 57లో 851 మందికి 733, అరట్లకోటలోని 85వ పోలింగ్ కేంద్రంలో 757 మందికి 660, 86లో 694 మందికి 561, 87లో 708 మందికి 600, 88లో 690 మందికి 600 మంది ఓట్లు వేశారు. మంగవరంలోని 89లో 945 మందికి 769, 90లో 859 మందికి 716, 91లో 715 మందికి 556, 92లో 663 మందికి 540, గుంటపల్లిలోని 94వ పోలింగ్ కేంద్రంలో 1181 మందికి 908, 95లో 1053 మందికి 874, గోపాలపట్నంలోని 96వ పోలింగ్ కేంద్రంలో 721 మందికి 595, 97లో 708 మందికి 568, 98లో 898 మందికి 839, సత్యవరంలో 99వ పోలింగ్ కేంద్రంలో 742 మందికి 679, 100లో 792 మందికి 686, 101లో 789 మందికి 650, 102లో 724 మందికి 568, 103లో 802 మందికి 641, 104లో 755 మందికి 545 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పెదరాంభద్రపురంలోని 105వ పోలింగ్ కేంద్రంలో 751 మందికి 606, 106లో 725 మందికి 595, 107లో 677 మందికి 569, 108లో 680 మందికి 569, 109లో 834 మందికి 760, ఎస్.నర్సాపురంలో 110లో 722 మందికి 644, 111లో 534 మందికి 484, పాల్తేరులోని 112వ పోలింగ్ కేంద్రంలో 942 మందికి 808, 113లో 916 మందికి 789, 114లో 1049 మందికి 904, 115లో 1003 మందికి 859, అంకంపేటలోని 116లో 916 మందికి 828 మంది ఓట్లు వేశారు. కందిపూడిలోని 117లో 821 మందికి 720, ఈదటంలోని 118లో 1006 మందికి 796, 119లో 776 మందికి 634, 120లో 924 మందికి 767, కొర్లయ్యపేటలోని 121లో 1047 మందికి 878, పాల్మన్‌పేటలోని 122లో 926 మందికి 786, 123లో 759 మందికి 645, కుమారపురంలోని 124వ పోలింగ్ కేంద్రంలో 1095 మందికి 914, 125లో 1076 మందికి 889, రాజగోపాలపురంలోని 126లో 843 మందికి 646, శ్రీరాంపురంలోని 127లో 1041 మందికి 801, 128లో 1129 మందికి 978, 129లో 1070 మందికి 884 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేశవరంలోని 130వ పోలింగ్ కేంద్రంలో 860 మందికి 787, 131లో 953 మందికి 805, వెంకటనగరంలోని 132లో 806 మందికి 687, రాజానగరంలోని 133లో 858 మందికి 743, 134లో 680 మందికి 579, మాసాహెబ్‌పేటలోని 135లో 1063 మందికి 914, 136లో 823 మందికి 712, రాజవరంలోని 137లో 1289 మందికి 1098, జగపతినగరంలోని 138లో 907 మందికి 807, పెంటకోటలోని 139వ పోలింగ్ కేంద్రంలో 981 మందికి 834, 140లో 1198 మందికి 968, 141లో 1164 మందికి 970, 142లో 1098 మందికి 888 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో స్వల్పంగానే పెరుగుదల

నక్కపల్లి : పాయకరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతం స్వల్పంగానే పెరిగిందని చెప్పాలి. 2019 ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో 81.74శాతం పోలింగ్ నమోదైంది. అప్పుడు 2,40, 285మంది ఓటర్లకు, 1,96,418 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తాజా ఎన్నికల్లో 82.41శాతం పోలింగ్ నమోదైంది. 2019 కంటే 2024 ఎన్నికల సమయానికి ఓటర్ల సంఖ్య సుమారు 10వేలకు పెరిగినప్పటికీ ఓటింగ్ మాత్రం ఒకశాతం మాత్రమే పెరడం విశేషం. ఈ నియోజకవర్గంలో 2,50,744 మంది ఓటర్లు ఉండగా 2,06,626 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నక్కపల్లి మండలంలో 65,289మంది ఓటర్లకు, 55227 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో పురుష ఓటర్లు 27665మందికాగా, మహిళా ఓటర్లు 27562మంది. నక్కపల్లి మండలంలో మాత్రం 84శాతం పోలింగ్ నమోదైంది.

గ్రామాల్లో పెరిగిన ఓటింగ్

ఎలమంచిలి : సార్వత్రిక ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఓటర్లు తమ ఓటు హక్కును ఎంతో ఉత్సాహంతో వినియోగించుకున్నారు. గత ఎన్నికల్లో కంటే ఈసారి ఓటర్లలో చైతన్యం విల్లివిరిసింది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఓటర్లు మండుతున్న ఎండను సైతం లెక్కచేయక పోలింగ్ బూత్‌ల వద్ద క్యూకట్టారు. ప్రధానంగా ఎలమంచిలి మునిసిపాలిటీ కంటే మండలంలోనే ఓటింగ్ శాతం పెరిగింది. మునిపాలిటీలో 81.13 శాతం ఓటింగ్ నమోదు కాగా, మండలంలో 88.75 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. ఎలమంచిలి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోనూ 246 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2,06,394 ఓటర్లు ఉండగా, 1,76,807 ఓట్లు పోలయ్యాయి. వీరిలో మహిళలు 90,492, పురుషులు 86,315 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో పోలింగ్‌బూత్‌ల వారీగా పోలైన ఓట్ల వివరాలు. మేజర్ పంచాయతీ ఏటికొప్పాకలో ఏడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా బూత్-1 లో 696 మంది ఓటర్లకు 619 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బూత్-2లో 777కు 649, బూత్-3 లో 705కు 606, బూత్-4 లో 582కు 587, బూత్-5లో 613కు 499, బూత్-6 లో 637కు 529, బూత్-7లో 1138కు 915, బూత్-8 బయ్యవరంలో 610కి 562, బూత్-9 ములకలాపల్లిలో 703కు 617, బూత్-10 పీఎస్ఆర్‌పేటలో 1081కు 1011, బూత్-11 పులపర్తిలో 1154కు 1048ఓట్లు పోలయ్యాయి. అలాగే, బూత్-12 పులపర్తిలో 531కు 475, బూత్-13 గూంద్రుబిల్లిలో 424కు 380, టీూత్-14 కృష్ణాపురంలో 961కు 886, బూత్-15 లక్కవరంలో 537కు 477, బూత్-16 పురుషోత్తపురంలో 1140 కు 938, బూత్-17 కొత్తలిలో 896కు 833, బూత్-18 పేరంటాలపాలెంలో 322కు 299, బూత్-19 పోతిరెడ్డిపాలెంలో 770కు 707, బూత్-20 రుక్మిణీపురంలో 823కు 757, బూత్-21 రేగుపాలెంలో 746కు 642, టీూత్-22 రేగుపాలెంలో 746కు 672, బూత్-23 లైనుకొత్తూరులో 674కు 625, బూత్-24 లైనుకొత్తూరులో 556కు 500, అలాగే, బూత్-58 పెద షేకిళ్లపాలెంలో 900కు 839, బూత్-59 తురంగలపాలెంలో 538కు 465, బూత్-60 జంపపాలెంలో 981 ఓటర్లకు గాను 933 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకన్నారు.

వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

» ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరగడమే నిదర్శనం : మాజీ ఎమ్మెల్యే పీలా



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

తుమ్మపాల, మే 15 : వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారని, ఇందుకు సోమవారం జరిగిన పోలింగ్‌లో ఓటింగ్ శాతం పెరగడమే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఓటర్లు కసితో ఓటు వేశారన్నారు. జూన్ నాలుగో తేదీ తరువాత వైసీపీని బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అనంతరం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, దేశంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడనున్నట్టు ఆయన చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలన సాగనుందన్నారు.

మూలస్వయంభూవరంలో రహదారిపై మురుగు తిష్ఠ

» రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న జనం » పట్టించుకోని పంచాయతీ

పరవాడ, మే 15 : మండలంలోని కలపాక పంచాయతీ పరిధి మూలస్వయంభూవరం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పైనుంచి మురుగు ప్రవహిస్తుంది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఈ దుస్థితి నెలకొంది. కొంత కాలంగా రహదారిపైనే మురుగు తిష్ఠవేస్తుండడంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బం దులు ఎదు ర్కొంటున్నారు. మురుగు కారణంగా దుర్వాసన వెదజల్లుతోంది. గ్రామంలో పూర్తిస్థాయిలో కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో వాడుకనీరంతా రహదారి పైకి వచ్చి నిలిచిపోతుంది. దీనివల్ల ఈగలు, దోమలు వృద్ధిచెంది రాత్రుళ్లు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో కాలువల నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టాలని కోరుతున్నారు.



రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు

పెల్లుబుకిన ప్రభుత్వ వ్యతిరేకత?

... 5వ పేజీ తరువాయి

పూర్తిచేసిన వారికి కూడా ఈ ప్రభుత్వం అవకాశాలను కల్పించలేకపోయిందని, చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే పరిశ్రమలు తీసుకువచ్చి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్న ఆలోచనతో కూటమికి ఓటేసేందుకు హైదరాబాద్ నుంచి వచ్చానని రాజేష్ అనే యువకుడు తెలిపాడు. తనలాగే ఎంతో మంది దూర ప్రాంతాల నుంచి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నట్టు వివరించాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపైనే తొలి సంతకం చేస్తానని చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడంతో నూజివీడులో కోచింగ్ తీసుకుంటున్న 20 మంది వచ్చి కూటమి అభ్యర్థులకు ఓటేశామని సరిత అనే యువతి చెప్పింది. గడిచిన ఐదేళ్లలో రియల్ ఎస్టేట్ బాగా దెబ్బతిందని, వ్యాపారాలు తగ్గుముఖం పట్టడంతో వెంచర్లు వేయడమే మానేశామని నగరానికి చెందిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు గడిచిన ఐదేళ్లలో వ్యవహరించిన తీరు, న్యాయానికి, చట్టానికి విరుద్ధంగా చేపట్టిన అనేక కార్యక్రమాలు, నగర పరిధిలో ప్రతిపక్ష నాయకులకు సంబంధించిన ఆస్తులపై దాడులు వంటివి ఆందోళన కలిగించాయని, మరోసారి అధికారాన్ని కట్టబెడితే ఏం చేస్తారన్న భయంతో కూటమికి ఓటేశానని ఓ ప్రైవేటు కాలేజీ లెక్చరర్ పేర్కొన్నారు.

నిరుపేద వర్గాల్లోనూ...

గత ఎన్నికల్లో వైసీపీకి మద్దతుగా నిలిచిన రోజువారీ కూలీలు, భవన నిర్మాణ రంగ కార్మికులు, మాల్స్ ఇతర దుకాణాల్లో పనిచేసే చిరుద్యోగులు కూడా ఈసారి వైసీపీకి వ్యతిరేకంగా కనిపించారు. పెరిగిన ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీల పెంపు వంటి అంశాలు ఈ వర్గాలను వైసీపీకి వ్యతిరేకంగా ఓటేసేలా ప్రభావితం చేసినట్టు చెబుతున్నారు. నెలకు రూ.15 వేలు వేతనం ఇస్తున్నారని, ఆ మొత్తం ఇంటి అద్దె, నిత్యావసర సరకుల కొనుగోలుకే సరిపోతోందని, బతకడం కష్టంగా ఉంటోందని రవి అనే ప్రైవేటు ఉద్యోగి వాపోయారు. కూటమి అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ భారమైనా తగ్గుతుందని, తన భార్య కూడా వస్త్ర దుకాణంలో పని చేస్తోందని, ఆమెకు బస్‌చార్జీలు కూడా మిగులుతాయని కూటమికి ఓటేశామన్నారు. కూటమి ప్రవేశపెడతామని చెబుతున్న పథకాలు బాగున్నాయని, అందుకే ఓటేశానని లక్ష్మి అనే గృహిణి పేర్కొన్నారు. జగన్ వచ్చిన తరువాత భవన నిర్మాణ కార్మికులకు రూపాయి కూడా సాయం చేయలేదని, గత ఎన్నికల్లో జగన్ కోసం పది మందితో ఓట్లేయించానని, ఈ ఎన్నికల్లో 20 మందికి చెప్పి మరీ కూటమికి ఓట్లేసేలా చేశానని రామారావు అనే తాపీమేస్త్రీ పేర్కొన్నాడు. ఏదిఏమైనా అన్ని వర్గాల్లోనూ వైసీపీ పట్ల స్పష్టమైన వ్యతిరేకత కనిపించింది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని మూడు, నాలుగు నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీకి కాస్త సానుకూలత కనిపించిందని చెబుతున్నారు. మిగిలిన నియోజకవర్గాల్లో కూటమి గాలి వీచిందని అంటున్నారు.

గ్రామీణంలో వెల్లివిరిసిన ఓటరు చైతన్యం

... 5వ పేజీ తరువాయి

ఎంబీపట్నంలోని 111, వైబీపట్నంలోని 115 పోలింగ్ కేంద్రాలలో ప్రజలు బారులు తీరి 90 శాతానికిపైగా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

నర్సీపట్నం మండలం అమలాపురంలోని 120, ఎరకన్నపాలెంలో 123, మెట్టపాలెం 124, 125, మొండికండిలోని 126, దుగ్గాడలోని 127, 128, ధర్మసాగరంలోని 136, 137, గురందొరపాలెంలోని 184, నగరంలోని 185, కొత్తలక్ష్మీపురంలోని 191, ఓఎల్‌పురంలోని 192 పోలింగ్ కేంద్రాలలో 90 శాతానికి పైగా ప్రజలు ఓట్లు వేశారు. మునిసిపాలిటీ పరిధిలోని కృష్ణాపురం 138, కొత్తబయపురెడ్డిపాలెం 139, పాత బయపురెడ్డిపాలెం 140, బలిఘట్టంలోని 146, 150, 151 పోలింగ్ కేంద్రాలలో 90 శాతం పోలింగ్ జరిగింది. మాకవరపాలెం మండలంలోని గన్నవారం 207, 208, కొండల అగ్రహారం 209, 211, లచ్చన్నపాలెంలో 228, జెడ్.గంగవరంలోని 241, శెట్టిపాలెం 242, రాచపల్లిలోని 244, బుచ్చిసీతయ్యపేటలోని 253, గంగలపల్లిలోని 254, 255, సుబ్రహ్మణ్యపాలెంలోని 262 పోలింగ్ కేంద్రాలలో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదుకావడం గ్రామీణ ప్రాంత ఓటర్లలో చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది.

భక్తిశ్రద్ధలతో గౌరీ పరమేశ్వరుల కల్యాణం



గౌరీ పరమేశ్వరుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అనకాపల్లి టౌన్, మే 15 : పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల ఆలయం ద్వితీయ వార్షికోత్సవాన్ని బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి విశేష పూజలు జరిపిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నసమారాధన చేపట్టారు. రాత్రి ఏడు గంటలకు గౌరీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవాన్ని రేజేటి రామాచార్యులు, రేజేటి అప్పలాచార్యులు బృందం ఆధ్వర్యంలో కన్నుల పండువగా సాగింది. పలువురు దంపతులు కల్యాణంలో కూర్చుని పూజలు చేశారు. ఉత్సవ కమిటీ, అన్నసమారాధన కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు పైడితల్లమ్మ మెరుపుల మహోత్సవం



రాంబిల్లి, మే 15 : మామిడివాడలో గురువారం పైడితల్లి అమ్మవారు మెరుపుల మహోత్సవం జరగనుంది. ఇందుకు సంబంధించి నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. మండలంలో ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందినది. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా సాయంత్రం పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

కూటమి క్యాంపెయినర్లకు సత్కారం




క్యాంపెయినర్లకు సత్కరించిన దృశ్యం

అనకాపల్లి టౌన్, మే 15 : కూటమి క్యాంపెయినర్లకు బుధవారం ఇక్కడి ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో సత్కరించారు. లక్ష్మీనగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టార్ క్యాంపెయినర్ కాండ్రేగుల సత్యనారాయణ, ఎన్నికల వర్తకుల టీమ్ లీడర్ బొడ్డేడ రాములకు పూలమాలల వేసి, శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కాండ్రేగుల జగ్గారావు మాట్లాడుతూ మునిసిపాలిటీలో కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సుమారు నలభై రోజులు చక్కని ఎన్నికల ప్రచారాన్ని చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు యల్లపు సత్యనారాయణ, కర్రి శివన్నారాయణ, డాక్టర్ డీడీ నాయుడు, కాండ్రేగుల రామలింగేశ్వరరావు, కాండ్రేగుల హరి సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పాయకరావుపేట, మే 15 : 33కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు ఫీడర్లలో గురు, శుక్రవారాల్లో వార్షిక నిర్వహణ పనులను చేపట్టనున్నట్టు ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. ఫీడర్ పరిధి గ్రామాలు, ప్రాంతాల్లో విద్యుత్ వైర్లకు మరమ్మతులు, చెట్ల కొమ్మలు నరకడం వంటివి చేపట్టనున్నామన్నారు. ఈ కారణంగా ఆయా ఫీడర్ల పరిధిలోని గ్రామాల్లో ఈ రెండురోజులు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. వినియోగదారులంతా ఇందుకు సహకరించాల్సిందిగా కోరారు.

బాత్‌రూమ్‌లో కొండ చిలువ



బాత్‌రూమ్‌లో ఉన్న కొండచిలువ

విశాఖపట్నం, మే 15 (ఆంధ్రజ్యోతి): నగర పరిధి ఆరిలోవలో గల ఒక ఇంట్లో కొండ చిలువ బుధవారం కలకలం సృష్టించింది. బాత్‌రూమ్ ఫ్లైజర్ ట్యాంకులోకి కొండ చిలువ వెళ్లగా, దాన్ని అటవీ శాఖ అధికారులు పట్టుకుని అడవిలో విడిచిపెట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆరిలోవ చివరి బస్టాపు ప్రాంతంలో ఒక మహిళ చిన్నారితో కలిసి నివాసం ఉంటోంది. మంగళవారం రాత్రి ఆమె చిన్నారితో కలిసి ఇంటి వరండాలో ఉండగా...కొండ చిలువ ఒకటి లోనికి వెళ్లడం గుర్తించింది. అది నేరుగా బాత్‌రూమ్‌లోకి వెళ్లడం, అప్పటికే రాత్రి సమయం కావడంతో పక్కింట్లో నిద్రించింది. ఉదయాన్నే స్థానికుల సహాయంతో కొండ చిలువ అటవీ శాఖ అధికారులకు సమాచారం చేరవేసింది. అటవీ శాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని బాత్‌రూమ్‌లోకి వెళ్లి పరిశీలించగా, ఫ్లైజర్ ట్యాంకులో ఉన్నట్టు గుర్తించారు. అటవీ శాఖ సిబ్బంది కొండ చిలువను చాకచక్యంగా పట్టుకుని అడవిలో విడిచిపెట్టారు.

ముద్దుర్తిలో ఇసుక దందా

... 5వ పేజీ తరువాయి

పుణ్య స్నానాలు ఆచరించడం ఆనవాయితీ. జిల్లా నలుమూలల నదిలో స్నానాలకు వస్తుంటారు. ఇసుక అక్రమార్కులు ఇసుక తవ్వేయడంతో, ఆలయం సమీపంలోనే నది లోతు ఏర్పడి. భక్తులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రాణాలు పోతున్నా, వ్యాపారులు కాసుల వేట ఆపకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంగమేశ్వర క్షేత్రం వద్ద జరుగుతున్న ఇసుక దందాకు అధికారులు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వెల్లివిరిసిన చైతన్యం.. పెరిగిన ఓటింగ్ శాతం

▸▸ రోలుగుంట మండలంలో 87 శాతం నమోదు

▸▸ మొత్తం 37,698 ఓట్లు.. పోలైనవి 33135

రోలుగుంట, మే 15: ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.మండలంలో 43 పోలింగ్ బూత్‌ల పరిధిలో 37698 మంది ఓటర్లు ఉండగా, 33135 మంది ఓ టర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 87 శాతం పోలింగ్ నమోదైంది. పంచాయతీల వారీగా వివరాలిలా ఉన్నాయి. ఎంకే పట్నంలో మొత్తం 1683 ఓ ట్లకు గాను 1408 పోలయ్యాయి. బీబీపట్నంలో 1149 ఓట్లకు 989 పోలయ్యాయి. రత్నంపేటలో 1855కు 1638 ఓట్లు పోలయ్యాయి.వి.శరభవరంలో 2362కు 2147 ఓట్లు పోలయ్యాయి.వడ్డిపలో 1151 ఓట్లకు 955 పోలయ్యాయి. అలాగే, బుచ్చెంపేటలో 2720 ఓట్లకు 2241, నిండుగొండ 1381 ఓట్లకు 1233 పోలయ్యాయి. ఎన్.కొత్తూరు 1159కు 1049 ఓట్లు, కె.నాయుడుపాలెం 1793 ఓట్లకు గాను 1546 పోలయ్యాయి. కొవ్వూరు 1699కు 1557 ఓట్లు పోలయ్యాయి. కొంతలంలో 1850కు 1631 ఓట్లు, అడ్డసరం 1050కు 896 ఓట్లు పోలయ్యాయి. కంచుగుమ్మల 1043కు 881 ఓ ట్లు, రోలుగుంటలో 3592కు 3090 ఓట్లు పోలయ్యాయి. కొండపాలెం 1508కు 1364 ఓట్లు పోలయ్యాయి. కుసర్లపూడి 2590 కు 2258 ఓట్లు పోలయ్యాయి. జానకిరాంపురంలో 1481కు 1366 ఓట్లు పోలయ్యాయి. జేపీ అగ్రహారంలో 996కు 924 ఓట్లు పోలయ్యాయి. కొమరవోలులో 1791కు 1611ఓట్లు పోలయ్యాయి. గుండుబాడులో 2062కు 1889 ఓట్లు పోలయ్యాయి. జగ్గంపేటలో 2783కు 2492 ఓట్లు నమోదయ్యాయి.

చీడికాడలో గతంకంటే 2.37శాతం అదనం..

చీడికాడ: మండలంలో గతంకంటే ఈసారి 2.37 శాతం అదనంగా ఓట్లు పోలయ్యాయి. 2019లో జరిగిన ఎన్నికల్లో మండలంలో 36,570 ఓట్లకుగాను 31,314 పోలయ్యాయి. 15162మంది పురుషులు, 16052 మంది మ హి ళలు ఉన్నారు. మొత్తం 85.63శాతం నమోదైంది. సోమవారం జరిగిన ఎన్నికల్లో 36720మంది ఓటర్లకు గాను 32381మంది ఓటుహక్కును వినియోగిం చుకు న్నారు. వీరిలో 15,718మంది పురుషులుకాగా, 16,653 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. 88శాతానికి పోలింగ్ నమోదైంది. గతంలోనూ ఈసారి జరిగిన ఎన్నికల్లోను పు రుషులకంటే మహిళ ఓటర్లు అధికంగా ఓటు హక్కును సద్వినియోగంచేసుకున్నారు. కొత్తగా నమోదైన యువత ఓట్లు వేయడానికి ఆసక్తి చూపించింది. ప్రధాన పార్టీలైన కూటమి, వైసీపీల నాయకులు ప్రతి ష్టాత్మకంగా తీసుకొని వలసవెళ్లిన ఓటర్లను గ్రామాలకు తీసుకువచ్చి ఓట్లు వేయించారు. వృద్ధులు సైతం ఓట్లు వేశారు.

బుచ్చెయ్యపేటలో 82.51 శాతం పోలింగ్..

బుచ్చెయ్యపేట: మండలంలో 82.51 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం 51, 777 ఓట్లకు గాను 42, 723 మంది ఓట్లేశారు. ఇందులో పురుషులు 25, 290 మందికి గాను 20,802 మంది (82.42శాతం), మహిళలు 26,537 మందికి గాను 21,921 మంది (82.61శాతం)ఓట్లు వేశారు. 146 పోలింగ్ కేంద్రం పోలేపల్లిలో అత్యధికంగా 918 ఓట్లకు గాను 870 మంది (94.77 శాతం) పోలింగ్ కాగా, అత్యల్పంగా 149 పోలింగ్ కేంద్రం చినప్పన్నపాలెంలో 1116 ఓట్లకు గాను 491 మంది(44 శాతం) పోలైనట్టు అధికారులు తెలిపారు.



నర్సీపట్నంలోని ఓ బూత్‌లో ఓటు వేయడానికి బారులు తీరిన మహిళలు



చుక్కపల్లిలో ఓటు వేయడానికి వృద్ధురాలిని తీసుకు వెళ్తున్న సిబ్బంది (ఫైల్)

నర్సీపట్నంలో 21276 మంది ఓటు వినియోగం

నర్సీపట్నం అర్బన్: నర్సీపట్నం మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో 21,276 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 30 పోలింగ్ కేంద్రాల్లో 23,842 ఓటర్లకుగాను 21276 మంది ఓటు వేశారు. అమలాపురం 120వ పోలింగ్ బూత్‌లో 1091 ఓట్లకు 989 మంది ఓటు వేశారు. అలాగే 121వ బూత్‌లో 990 ఓట్లకు 882 ఓట్లు పోలయ్యాయి. యరకన్నపాలెంలో 122 బూత్‌లో 827 ఓట్లకు 719, 123వ బూత్‌లో 729 ఓట్లకు 660 ఓట్లు, మెట్టపాలెంలో 124వ బూత్‌లో 862 ఓట్లకు 801, 125వ బూత్‌లో 370 ఓట్లకు 340 మంది, మొండికండి 126 బూత్‌లో 593 ఓట్లకు 535 ఓట్లు, దుగ్గాడ 127వ బూత్‌లో 576 ఓట్లకు 550, 128వ బూత్‌లో 767 ఓట్లకు 721 ఓట్లు పోలయ్యాయి. వేములపూడిలోని129వ బూత్‌లో 547 ఓట్లకు 483, 130వ బూత్‌లో 872 ఓట్లకు 784 ఓట్లు, 131వ బూత్‌లో 676 ఓట్లకు 575 ఓట్లు, 132వ బూత్‌లో 682 ఓట్లకు 527 ఓట్లు, 133వ బూత్‌లో 957 ఓట్లకు 784 ఓట్లు పోలయ్యాయి. బంగారయ్యపేటలో 134 బూత్‌లో 468 ఓట్లకు 421 ఓట్లు, వేములపూడి 135బ ూత్‌లో 1061 ఓట్లకు 892 ఓట్లు పోలయ్యాయి. దర్మసాగరం 136వ బూత్‌లో 953 ఓట్లకు 862 మంది, 137వ బూత్‌లో 957 ఓట్లకు 874, నీలంపేట 181వ బూత్‌లో 1142 ఓట్లకు 1036, గబ్బాడ 182వ బూత్‌లో 780 ఓట్లకు 698, గురందరపాలెం 184వ బూత్‌లో 1203 ఓట్లకు 1114, నగరం 185 బూత్‌లో 573 ఓట్లకు 521, చెట్టుపల్లి 186వ బూత్‌లో 833 ఓట్లకు 736, 187వ బూత్‌లో 923 ఓట్లకు 829, 188వ బూత్‌లో 1044 ఓట్లకు 931 ఓట్లు, 189వ బూత్‌లో 605 ఓట్లకు 522, 190వ బూత్‌లో 611 ఓట్లకు 540, కె.లక్ష్మీపురంలోని 191ం బూత్‌లో 700 ఓట్లకు 643, ఓఎల్‌పురం 192 బూత్‌లో 585 ఓట్లకు 547 మంది ఓటు వేశారు.



అటవీ అధికారులకు పట్టుబడ్డ కలప ఇదే..

పాతకృష్ణాదేవిపేటలో కలప దుంగల పట్టివేత

కృష్ణాదేవిపేట, మే 15: గొలుగొండ మండలం పాతకృష్ణాదేవిపేటలో పలువురు కార్పెంటర్ల ఇళ్ల వద్ద బుధవారం అటవీ రేంజ్ అధికారి సుంకర వెంకటరావు సిబ్బందితో దాడులు నిర్వహించారు.ఈ మేరకు ముగ్గురు కార్పెంటర్ల ఇళ్ల వద్ద 28 గన్నర, నల్లమద్ది, ఇతర జాతులకు చెందిన కలప దుంగలను పట్టుబడ్డాయి. అలాగే పాతకృష్ణాదేవిపేట-బంగారంపేట మార్గమధ్యంలో పాతకృష్ణాదేవిపేటకు చెందిన కొర్రా సత్తిబాబు ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న నల్లమద్ది, గన్నర, ఇతర జాతులకు చెందిన మూడు దుంగలను పట్టుకున్నారు. కలప స్వాధీనం చేసుకుని బైక్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో రేంజర్ మాట్లాడుతూ ఏఎల్ పురం, పాతకృష్ణాదేవిపేట, పల్లావూరు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా కార్పెంటర్లు అక్రమ కలపతో ఫర్నిచర్ చేస్తున్నారన్నారు. ఇక నుంచి అనుమతులు పొంది ఫర్నిచర్ చేయాలని, లేనిపక్షంలో దాడులు విస్తృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో గొలుగొండ సెక్షన్ అధికారులు లక్ష్మణ్, సుబ్బారావు, గణపతి, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



రోగులను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

రావికమతం, మే 15: మండలంలోని టి.అర్జాపురంలో బుధవారం నిర్వహిచిన ఉచిత మెగా కంటి వైద్యం శిబిరం విజయవంతమైంది. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంను గ్రామ సర్పంచ్ మడగల ఫాల్గుణ ప్రారంభించారు. వంద మంది రోగులకు కంటి వైద్య పరీక్షలను శంక్ ఫౌండేషన్ వైద్యులు వరహాలు, ఎంఎల్‌హెచ్‌పీ అనితాకుమారి నిర్వహించారు. వీరిలో ఆపరేషన్లు అవసరంగా గుర్తించి 36 మందికి విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించారు. ఉచితంగా శ స్త్ర చికిత్స చేసి వీరిని తిరిగి ఇళ్ళకు చేర్పిస్తామని క్యాంప్ కోఆర్డినేటర్ సీహెచ్ అశ్వనీకుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు



అంత్రిగుడ రహదారి మలుపులో బోల్తాపడ్డ బైక్.. పక్కన క్షతగాత్రుడు

డుంబ్రిగుడ, మే 15: మండలంలోని అంత్రిగుడ రహదారి మలుపులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. పంతలచింత గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఉపాధి హామీ పథకం పనులు చేసుకుని స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. అంత్రిగుడ మలుపు వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి బైక్‌పై వస్తున్న విజయనగరం ప్రాంతానికి చెందిన వ్యక్తులు ఢీకొన్నారు. ఈ సంఘటనలో పంతలచింత యువకులు తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. అలాగే ప్రమాదంలో మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన జరిగిన వెంటనే క్షతగాత్రులు విజయనగరం వెళ్లిపోవడంతో పూర్తి వివరాలు తెలియరాలేదు.



అంభేరుపురం జంక్షన్ సమీపంలో బీఎన్ రహదారిలో గోతుల్లో నిచిపోయిన వర్షం నీరు



ఛిద్రమవుతున్న రోడ్డు

అంభేరుపురం వద్ద రహదారి కష్టాలు యథాతథం

▸▸ ఎన్నికల ముందు వైసీపీ నేతల గోతులు పూడ్చివేత

▸▸ ఇటీవల వర్షాలకు రోడ్డుపై నిలిచిన నీరు

▸▸ వాహనదారులకు అవస్థలు

చోడవరం, మే 15: వాహనదారులకు మళ్లీ రహదారి కష్టాలు ప్రారంభమయ్యాయి. మండలంలోని అంభేరుపురం జంక్షన్ సమీపంలోని భారీ గుంతలతో చెరువులా మారిన ఆర్ అండ్‌బీ రోడ్డులో గోతులను ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ నేతలు కొద్దిరోజులు కిందట పూడ్చివేత పనులు చేపట్టారు.దీనితో ఇంతకాలం ఇబ్బంది ఎదుర్కొన్న వాహ నదారులు సమస్య తీరిందని ఊపిరి పీల్చుకున్నారు. తీరా సమస్య యథాతథమైంది. స్థానిక అధికారుల అలసత్వంతో మళ్లీ అంభేరుపురం వద్ద కష్టాలు పునరావృతం అయ్యే పరిస్థితి కనపడుతున్నది. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు ఈ రహదారిపైనే నిలిచిపోయింది. ఈ నీరు బయటకు పోయే మార్గం లేకుండా రోడ్డుకు ఇరువైపులా దుకాణాలను వ్యాపారులు ఎత్తు చేసుకోవడంతో వాన నీరు రోడ్డుపై ఉండిపోతోంది. నీటి నిల్వతో తారురోడ్డు త్వరగా దెబ్బతిని గోతులు యథతథగా దర్శనమిచ్చే పరిస్థితి కనపడతున్నది. ఆర్అండ్ బీ అధికారులు ఎటూ పట్టించుకోవడం లేదు.

కనీసం స్థానిక పంచాయతీ అధికారులైనా ప్రధాన రహదారిపై నిలిచిన ఈ వాననీటిని బయటకు పంపించే చర్యలు చేపట్టకపోవడాన్ని స్థానికులు, వాహనదారులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణితోనే మళ్లీ రోడు కష్టాలు తప్పని పరిస్థితి కనపడుతున్నది. ఇకనైనా అధికారులు స్పందించి అంభేరుపురం జంక్షన్ వద్ద రోడ్డుపై నిలువ ఉన్న నీటిని తొలగించేలా విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఉపాధి వేతనం తక్కువ గిట్టుబాటుపై ఎంపీడీవో ఆగ్రహం

చీడికాడ, మే 15: ఉపాధి హామీ పథకంలో సరాసరి వేతనానికి మరీ తక్కువగా ఉండటానికి గల కారణాలు ఏమిటని ఎంపీడీవో జె. ఉమా మహేశ్వరి వీఆర్పీలపై మండిపడ్డారు. ఎంపీడీవో కార్యాలయంలో వీఆర్పీ లతో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో సరాసరి వేతనం రూ.292 కాగా, ప్రస్తుతం మండలంలో ఎక్కువ పంచాయతీల పరిధిలో రూ.283లు వరకూ పనులు చేయిస్తున్నట్లు చెప్పారు. వీటిలో ఐదు పంచాయతీల్లో మరీ తక్కువగా ఉందన్నారు. దీనికి గల కారణాలు ఏమిటని వీఆర్పీలను ప్రశ్నించారు. వచ్చే వారం సమావేశంనాటికి జిల్లాలో ఉన్న సరాసరి వేతనానికి తగ్గకుండా వేతనదారులతో పనులు చేయించాలని ఆదేశిం చారు. వేతనదారుల మస్తర్లు సరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని కోరారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీవో సియ్యాద్రి నాగరాజు, ఈసీ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్‌లు బిఎస్.పాత్రుడు, కెవై.నాయుడు, మోహన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమామహేశ్వరి

గురుకుల ప్రవేశ పరీక్షల్లో వాలాబు గిరిజన విద్యార్థులు సత్తా

దేవరాపల్లి, మే 15: మండలంలోని పాత వాలాబు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాల ఐదవ తరగతిలో చేరడానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటారు. జె.కార్తీక్, పి.నవీన్, లోహిత్, డి.భగవాన్ సంతోషి, కె.చాందిని, పి.కోమలి, టి.అచ్చియ్యమ్మ ఉన్నారు. సింహాచలం, భీమిలి గురుకులాల్లో సీట్లు సాధించారు.

తేలికపాటి వర్షం

మాడుగుల రూరల్, మే 15: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం తేలిక పాటి వర్షం పడింది. ఉదయం నుంచి ఎండ తీవ్రతతోపాటు, ఉక్కపోతతో మండల ప్రజలు ఇబ్బంది పడ్డారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో వాతావరణంలో ఒక్కసారిగా మార్పు కనిపించి తేలిక పాటి వర్షంతో ప్రజలు ఉపశమనం పొందారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు



రోగులకు ఆరోగ్య తనిఖీలు చేస్తున్న వైద్యులు

దేవరాపల్లి, మే 15: పినకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం వైద్యశిబిరాలు నిర్వహించినట్టు వైద్యాధికారులు జి.వెంకటేష్, డి.రూప్‌చంద్ తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలైన రాచకిలంలో 40 మందికి, దాయర్తిలో 38 మందికి, మద్రెబు 22 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్టు వివరించారు. పర్యవేక్షకురాలు సావిత్రి, విజయ, కె.పుష్ప, శ్రావణి, ఎంఎల్‌హెచ్‌పీ పుష్ప, ఎస్.రాంబాబు పాల్గొన్నారు.

వేసవి శిబిరం ప్రారంభం



శిక్షణ శిబిరం నిర్వహిస్తున్న గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు

దేవరాపల్లి, మే 15: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలను లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. తాతయ్య చెప్పిన కథలు పుస్తకం నుంచి మాటకారి నక్క అనే కథను చదివించి అందులో నీతిని విద్యార్థులకు వివరించారు.

ముద్దుర్తిలో ఇసుక దందా

... 5వ పేజీ తరువాయి

పుణ్య స్నానాలు ఆచరించడం ఆనవాయితీ. జిల్లా నలుమూలల నదిలో స్నానాలకు వస్తుంటారు. ఇసుక అక్రమార్కులు ఇసుక తవ్వేయడంతో, ఆలయం సమీపంలోనే నది లోతు ఏర్పడి. భక్తులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రాణాలు పోతున్నా, వ్యాపారులు కాసుల వేట ఆపకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంగమేశ్వర క్షేత్రం వద్ద జరుగుతున్న ఇసుక దందాకు అధికారులు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పెల్లుబుకిన ప్రభుత్వ వ్యతిరేకత?

... 5వ పేజీ తరువాయి

పూర్తిచేసిన వారికి కూడా ఈ ప్రభుత్వం అవకాశాలను కల్పించలేకపోయిందని, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే పరిశ్రమలు తీసుకువచ్చి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్న ఆలోచనతో కూటమికి ఓటేసేందుకు హైదరాబాద్ నుంచి వచ్చానని రాజేష్ అనే యువకుడు తెలిపాడు. తనలాగే ఎంతోమంది దూర ప్రాంతాల నుంచి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నట్టు వివరించాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపైనే తొలి సంతకం చేస్తానని చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడంతో నూజివీడులో కోచింగ్ తీసుకుంటున్న 20 మంది వచ్చి కూటమి అభ్యర్థులకు ఓటేశామని సరిత అనే యువతి చెప్పింది. గడిచిన ఐదేళ్లలో రియల్ ఎస్టేట్ బాగా దెబ్బతిందని, వ్యాపారాలు తగ్గుముఖం పట్టడంతో వెంచర్లు వేయడమే మానేశామని నగరానికి చెందిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు గడిచిన ఐదేళ్లలో వ్యవహరించిన తీరు, న్యాయానికి, చట్టానికి విరుద్ధంగా చేపట్టిన అనేక కార్యక్రమాలు, నగర పరిధిలో ప్రతిపక్ష నాయకులకు సంబంధించిన ఆస్తులపై దాడులు వంటివి ఆందోళన కలిగించాయని, మరోసారి అధికారాన్ని కట్టబెడితే ఏం చేస్తారన్న భయంతో కూటమికి ఓటేశానని ఓ ప్రైవేటు కాలేజీ లెక్చరర్ పేర్కొన్నారు.

నిరుపేద వర్గాల్లోనూ...

గత ఎన్నికల్లో వైసీపీకి మద్దతుగా నిలిచిన రోజువారీ కూలీలు, భవన నిర్మాణ రంగ కార్మికులు, మాల్స్, ఇతర దుకాణాల్లో పనిచేసే చిరుద్యోగులు కూడా ఈసారి వైసీపీకి వ్యతిరేకంగా కనిపించారు. పెరిగిన ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీల పెంపు వంటి అంశాలు ఈ వర్గాలను వైసీపీకి వ్యతిరేకంగా ఓటేసేలా ప్రభావితం చేసినట్టు చెబుతున్నారు. నెలకు రూ.15 వేలు వేతనం ఇస్తున్నారని, ఆ మొత్తం ఇంటి అద్దె, నిత్యావసర సరకుల కొనుగోలుకే సరిపోతోందని, బతకడం కష్టంగా ఉంటోందని రవి అనే ప్రైవేటు ఉద్యోగి వాపోయారు. కూటమి అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ భారమైనా తగ్గుతుందని, తన భార్య కూడా వస్త్ర దుకాణంలో పని చేస్తోందని, ఆమెకు బస్‌చార్జీలు కూడా మిగులుతాయని కూటమికి ఓటేశామన్నారు. కూటమి ప్రవేశపెడతామని చెబుతున్న పథకాలు బాగున్నాయని, అందుకే ఓటేశానని లక్ష్మి అనే గృహిణి పేర్కొన్నారు. జగన్ వచ్చిన తరువాత భవన నిర్మాణ కార్మికులకు రూపాయి కూడా సాయం చేయలేదని, గత ఎన్నికల్లో జగన్ కోసం పది మందితో ఓట్లేయించానని, ఈ ఎన్నికల్లో 20 మందికి చెప్పి మరీ కూటమికి ఓట్లేసేలా చేశానని రామారావు అనే తాపీమేస్త్రీ పేర్కొన్నాడు. ఏదిఏమైనా అన్ని వర్గాల్లోనూ వైసీపీ పట్ల స్పష్టమైన వ్యతిరేకత కనిపించింది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని మూడు, నాలుగు నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీకి కాస్త సానుకూలత కనిపించిందని చెబుతున్నారు. మిగిలిన నియోజకవర్గాల్లో కూటమి గాలి వీచిందని అంటున్నారు.

చెత్త బుట్టలు నిరుపయోగం.. వృథాగా ప్రజా ధనం!

మాకవరపాలెం, మే 15: మండలంలో చెత్త బుట్టలు నిరుపయోగంగా పడివున్నాయి. మండల పరిషత్ కార్యాలయం ఓ మూలన ఎందుకూ కొరగాకుండా ఉన్నాయి. ప్రతీ గ్రామానికి తడి, పోడి చెత్తను స్వీకరించేందుకు మండల పరిషత్ కార్యాలయానికి సుమారు 2,400 చెత్త బుట్టలు వచ్చాయి. అధికారులు ఐదు నెలలుగా వీటిని పంపిణీ చేయ కుండా మూలన పడేశారు. వీటిని సచివాలయాలకు పంపిణీ చేస్తే అక్కడ తడి, పోడి చెత్తను స్వీకరించి చెత్త సంపద కేంద్రాలకు తరలించేవారని, ఈ బుట్టలన్నీ కార్యాయలంలోనే వదిలేయడంతో పారిశుధ్య సమస్య తలెత్తుతోంది. అలాగే దీంతో ప్రభుత్వ ధనం కూడా వృథా అవుతున్నదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.



మండల పరిషత్ కార్యాయలంలో వృథాగా పడివున్న చెత్త బుట్టలు

గ్రామీణంలో వెల్లివిరిసిన ఓటరు చైతన్యం

... 5వ పేజీ తరువాయి

ఎంబీపట్నంలోని 111, వైబీపట్నంలోని 115 పోలింగ్ కేంద్రాలలో ప్రజలు బారులు తీరి 90 శాతానికిపైగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. నర్సీపట్నం మండలం అమలాపురంలోని 120, ఎరకన్నపాలెంలో 123, మెట్టపాలెం 124, 125, మొండికండిలోని 126, దుగ్గాడలోని 127, 128, ధర్మసాగరంలోని 136, 137, గురందొరపాలెంలోని 184, నగరంలోని 185, కొత్తలక్ష్మీపురంలోని 191, ఓఎల్‌పురంలోని 192 పోలింగ్ కేంద్రాలలో 90 శాతానికి పైగా ప్రజలు ఓట్లు వేశారు. మునిసిపాలిటీ పరిధిలోని కృష్ణాపురం 138, కొత్తబయపురెడ్డిపాలెం 139, పాత బయపురెడ్డిపాలెం 140, బలిఘట్టంలోని 146, 150, 151 పోలింగ్ కేంద్రాలలో 90 శాతం పోలింగ్ జరిగింది. మాకవరపాలెం మండలంలోని గన్నవారం 207, 208, కొండల అగ్రహారం 209, 211, లచ్చన్నపాలెంలో 228, జెడ్.గంగవరంలోని 241, శెట్టిపాలెం 242, రాచపల్లిలోని 244, బుచ్చిసీతయ్యపేటలోని 253, గంగలపల్లిలోని 254, 255, సుభద్రయ్యపాలెంలోని 262 పోలింగ్ కేంద్రాలలో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదుకావడం గ్రామీణ ప్రాంత ఓటర్లలో చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది.